

సైబర్ మాయ..

- ఆశ చూపే మెసేజ్‌లు ఎర
- స్పందిస్తే ఖాతా ఖాళీ
- రోజుకో ఉపాయం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మీకు కారు కావాలా.. దాని వాల్యూకి సరిపడా డబ్బు కావాలా అనే ఆఫర్‌కి టెమ్ట్ అయ్యారో సైబర్ వలలో చిక్కుకున్నట్టే. లక్కీ డ్రా తగిలిందంటూ వచ్చిన మెసేజ్‌కు రిప్లై ఇచ్చారో మీ అకౌంట్ ఖాళీ అయినట్టే. షాపింగ్ చేసినందుకు కూపన్ వచ్చిందని ఫోన్ చేస్తే మీ వివరాలు చెప్పారో జేబుకు చిల్లుపడినట్టే. అడ్డంగా తినమరిగిన సైబర్ నేరగాళ్లు అనేక దారులను వెతుక్కుంటున్నారు. రోజుకో విధంగా పూటకో ప్లాన్ వేసి మోసాలకు తెగబడుతున్నారు. తాజాగా సరికొత్త ఉపాయంతో సమాజంలోకి చొరబడుతున్నారు సైబర్ మాయగాళ్లు...

డిజిటల్ లావాదేవీలు అధికంగా జరుగుతున్నాయి. ఇ-కామర్స్ సంస్థల్లో కొనుగోళ్లు, దుకాణాల్లో చెల్లింపులు అన్నీ డిజిటల్‌లోనే జరుగుతున్నాయి. ఇదే అదనుగా మోసగాళ్లు బ్యాంకింగ్ యాప్‌లే లక్ష్యంగా కొత్త వైరస్‌లను సృష్టించి, మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. ఈ వైరస్‌ల లింకులను ఒక్కసారి క్లిక్ చేస్తే చాలు.. ఫోన్‌లో ఉన్న బ్యాంకింగ్ యాప్‌ల సమాచారం నేరగాళ్లకు చేరిపోతోంది. ఇప్పుడు తాజాగా మరో కొత్త వైరస్ వచ్చింది. ఇప్పటి వరకు మెసేజ్‌ల ద్వారా బురిటీ కొట్టించిన సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు ఏకంగా వైరస్‌లను సృష్టించి జనాల ఫోన్లలోకి వదులుతున్నారు. సోవా పేరుతో ఒక వైరస్ మొబైల్ ఫోన్లలోకి జొరబడుతోంది. క్షణాల్లో ఫోన్ హాక్ అవుతుంది. డాటా మొత్తం సైబర్ నేరగాళ్లకు చేరుతుంది. అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు హెచ్చరిస్తున్నాయి. అరచేతిలోనే బ్యాంకింగ్ లావాదేవీలన్నీ క్షణాల్లో నిర్వహించుకునే వీలు యాప్‌ల ద్వారా వీలవుతుంది. ఇప్పుడు ప్రతి బ్యాంకూ తమ ఖాతాదారుల ప్రయోజనం కోసం వీటిని అందుబాటులోకి తీసుకొచ్చాయి. అవగాహనతో వీటిని వాడితే ఎలాంటి ఇబ్బందీ ఉండదు. కానీ, మోసగాళ్లు ఈ బ్యాంకింగ్ యాప్‌లను పోలినట్లుగానే మరో నకిలీ యాప్‌లను సృష్టిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా బ్యాంకింగ్ యాప్‌ల నుంచి సమాచారాన్ని తస్కరించేందుకు సోవా మొబైల్ బ్యాంకింగ్ మాల్‌వేర్ ద్వారా ప్రయత్నిస్తున్నారు. మొబైల్ ఫోన్లకు మెసేజ్ పంపిస్తున్నారు. అందులో ఉన్న పొరపాటున క్లిక్ చేస్తే చాలు. ఈ ఆండ్రాయిడ్ ట్రోజన్ ఫోన్‌లోకి డౌన్‌లోడ్ అయిపోతుంది. ఇక ఫోన్ మీ చేతిలోనే ఉన్నా దానిలో సమాచారం అంతా వారి గుప్పిట్లోకి వెళ్లిపోతుంది. క్షణాల్లో ఖాతా ఖాళీ అవుతుంది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సోవా వైరస్ విషయంలో బ్యాంకులకు సమాచారం ఇచ్చింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలనూ సూచించింది. దీంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌లతో పాటు పలు బ్యాంకులు ఈ విషయంపై ఖాతాదారులను అప్రమత్తం చేస్తూ మెసేజ్‌లు పంపిస్తున్నాయి. సోవా మాల్‌వేర్ ఫోన్లలో చేరి, అందులో ఉన్న వ్యక్తిగత సమాచారంతోపాటు, నెట్- బ్యాంకింగ్ యాప్‌లను వాడినపుడు పాస్‌వర్డ్‌లను దొంగిలిస్తుంది. ఒక్కసారి ఇది ఫోన్‌లో చేరితే..దీన్ని తొలగించడం దాదాపు అసాధ్యం నిపుణులంటున్నారు. ఈ వైరస్ ఎక్కువగా మెసేజ్‌ల రూపంలోనే వస్తోంది. ఒక్కసారి ఫోన్‌లో చేరాక.. అందులో ఉన్న యాప్‌ల గురించి కమాండ్ అండ్ కంట్రోల్ సర్వర్‌కు సమాచారాన్ని చేరవేస్తుంది. ఆ తర్వాత అందులో ఉన్న బ్యాంకింగ్ యాప్‌లను లక్ష్యంగా చేసుకొని, మాల్‌వేర్‌ను పంపించి ఖాతా ఖాళీ చేస్తున్నారు. సోవా వైరస్ విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలంటూ బ్యాంకులు సూచిస్తున్నాయి. ఆఫీషియల్ యాప్ స్టోర్ల నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. యాప్ ఉపయోగించుకునేందుకు అవసరమైన మేరకు మాత్రమే సమాచారాన్ని అందించాలంటున్నారు. యాప్‌లు ఇస్తున్న అప్‌డేట్లను ఎప్పటికప్పుడు ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే వెబ్‌సైట్ లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని వార్నింగ్ ఇస్తున్నారు బ్యాంకులకు సంబంధించిన టెక్నికల్ నిపుణులు.



వైఎస్ జగన్‌ది పట్టువీడని సంకల్పం

- ఎమ్మెల్యేలు, మేయర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

పట్టువీడని సంకల్పానికి ప్రతిరూపం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ. హఫీజ్‌ఖాన్, నగర మేయర్ బివై. రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి మోహన్ రెడ్డి అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసి ఐదేళ్లయిన సందర్భంగా కర్నూలు నగరంలో వైసిపి శ్రేణులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యాలయంలో, వైఎస్ఆర్ సర్కిల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ హఫీజ్ ఖాన్, బివై. రామయ్య వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2017లో ఇడుపులపాయలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రను ప్రారంభించారన్నారు. ఇచ్ఛాపురంలో 9 జనవరి 2019న ముగించారన్నారు. 13 జిల్లాల్లోని 134 నియోజకవర్గాల్లో.. 2,516 గ్రామాల్లో.. 124 బహిరంగ సభలతో.. 55 ఆత్మీయ సమ్మేళనాలతో దాదాపు రెండు కోట్లమంది ప్రజలతో మమేకమయ్యారన్నారు. ఇడుపులపాయ టు ఇచ్ఛాపురం వరకు 341 రోజులు.. 3,648 కిలోమీటర్లు నడక ద్వారా ప్రజా సమస్యల్ని తెలుసుకుంటూ పాదయాత్ర ప్రస్థానం సాగిందన్నారు. మహాత్మాగాంధీ కళలను సాకారం చేస్తూ సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా సచివాలయం వ్యవస్థను రూపుదిద్దారన్నారు. దేశానికే ఆదర్శవంతమైన పాలన చేస్తున్న నాయకుడిగా, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, కార్పొరేటర్లు రాజరాజేశ్వరరెడ్డి, కోఆప్షన్ మెంబర్లు, వైసిపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న నాయకులు

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో సోమవారం స్పందన ప్రజా వినతులు స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఇందు ప్రకాష్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రతి ఒక్కరూ గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఓమ్ని ఆసుపత్రి గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ ఇందు ప్రకాష్ తెలిపారు. శనివారం ఓమ్ని హాస్పిటల్ ఆధ్వర్యంలో నగరంలోని రోజావీధిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నగర ప్రజలకు వైద్య సేవలు అందించారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఇందుప్రకాష్, డాక్టర్ రసూల్, డాక్టర్ సలీమ్, జిఎం ప్రదీప్, కార్పొరేట్ మేనేజర్ నదీమ్, సిఇఒ శ్రీనివాస్ తాంబే పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ ఇందు ప్రకాష్

పథకాల అమలుపై

నిరంతర నిఘా

- అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి
- పారదర్శకంగా సేవలు అందించాలి
- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి



ప్రజాశక్తి - కర్నూలు క్రైం

ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేసే ప్రతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ ప్రభుత్వ అధికారులు సేవలను అందించాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు జిల్లా ఎస్పీ కె.తిరుమలేశ్వర రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధానంలో ఎలాంటి లోపాలు ఉండకుండా ప్రభుత్వ నిర్దేశిత క్రమంలో అందేలా చూసేందుకు ఎప్పటికప్పుడు నిఘా వేస్తూ పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అధికారులు ఎలాంటి నిబంధనలను అతిక్రమించినా, అవినీతికి పాల్పడినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాశక్తి నిర్వహించిన ముఖాముఖిలో ఆయన ఇలా ప్రతిస్పందించారు..

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ప్రధాన పాత్ర ఏమిటి?

ఆర్‌విఇఒ : విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయా? లేదా? అన్న విషయాలపై నిఘా ఉంచుతుంది. ఆపై ప్రభుత్వ సిబ్బందిపై ఏవైనా ఫిర్యాదులు అందినా వాటిపై విచారణ జరిపి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తుంది. పారదర్శక, అవినీతి రహిత సమాజాన్ని చూడాలన్నది ప్రధాన ఉద్దేశం.

విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంటు జిల్లాలో ఎలా పని చేస్తోంది?

ఆర్‌విఇఒ : జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు బాగా పని చేస్తోంది. ఎప్పటికప్పుడు ప్రభుత్వం, డిజి, ఉన్నతాధికారులు ప్రాధాన్యతా క్రమంలో ఇచ్చే గైడెన్స్‌లో తనిఖీలు చేపడుతున్నాం. జిల్లాలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి తనిఖీలు చేస్తున్నాం. ఇందులో గుర్తించిన లోపాలను ఉన్నతాధికారులకు రిపోర్టు పంపుతున్నాం.

నూతన జిల్లాల ఏర్పాటు తర్వాత శాఖ పరిధి మారిందా?

ఆర్‌విఇఒ : నూతన జిల్లాలు ఏర్పాటు తర్వాత శాఖ పరిధిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. జిల్లాలు ఏర్పాటు అయినప్పటికి శాఖ పరిధిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు.

జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోందని వినికిడి ఉంది. దీనిపై మీరేమంటారు?

ఆర్‌విఇఒ : పిడిఎస్ బియ్యం రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాం. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు భారీఎత్తున ఉమ్మడి జిల్లాలో పెద్దఎత్తున దాడులు నిర్వహించి బియ్యాన్ని, వాహనాలను సీజ్ చేసి, నిందితులపై కేసులను నమోదు చేస్తున్నాం. ఇప్పటికే వందల టన్నులు బియ్యాన్ని సీజ్ చేశాం. ఎక్కడైనా పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నట్లు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకుంటాం.

కలుషితాహార విక్రయదారులపై ఈ మధ్య ఏమైనా దాడులు నిర్వహించారా?

ఆర్‌విఇఒ : జిల్లాలో అక్కడక్కడా కలుషితాహారం, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను హోటళ్లలో విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఆ మేరకు మా సిబ్బంది పలుచోట్ల హోటళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఆయా హోటళ్లలో పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా? లేదా? నిల్వ ఉంచిన ఆహార పధార్థాలనేమైనా విక్రయిస్తున్నారా? అన్న అంశాలను పరిశీలించారు. వాటిలో పలు చోట్లపై విషయాలు నిజమేనని తేలింది. ఈ మేరకు సదరు హోటళ్ల యజమానులకు జరిమానా విధించి హెచ్చరికలు జారీ చేశాం.

ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏమైనా తనిఖీలు నిర్వహించారా?

ఆర్‌విఇఒ : ప్రభుత్వ వసతి గృహాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటీవల తనిఖీలను నిర్వహించాం. చాలా వరకు సంతృప్తికరంగానే ఉన్నాయి. అక్కడక్కడా కొన్ని లోపాలను గుర్తించాం. అందులో ప్రధానంగా జగనన్న గోరుముద్దలో మెనూను అమలు చేయకపోవడం, స్టాకు రిజిస్టర్లు నిర్వహించకపోవడం, అప్డేట్ చేయకపోవడం, పై అధికారులు విజిటింగ్‌లు నిర్వహించకపోవడం వంటి అంశాలు గుర్తించాం.

జిల్లాలో రైతులకు ప్రభుత్వం నుంచి అందించే సేవలు సక్రమంగా అమలవుతున్నాయా? ఫెర్టిలైజర్ షాపులపై దాడులు చేశారా?

ఆర్‌విఇఒ : జిల్లాలో ప్రభుత్వం రైతులకు అందించే అన్ని రకాల సేవలను ప్రధానంగా ఆర్‌బికెల ద్వారా అందిస్తోంది. ఇటీవల కాలంలో ఆర్‌బికెలను తనిఖీ చేశాం. ఇక్కడ ప్రధానంగా రైతులకు అందించే ఎరువులు, ఫెర్టిలైజర్లు పంపిణీ, ధాన్యం ఈ - ప్రొక్యూర్‌మెంట్, ఇతర అంశాలను పరిశీలించాం. చాలా చోట్ల స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం, కియోస్కి మెషిన్‌ను వినియోగంలో పెట్టకపోవడం, ఎసిబి టోల్ ఫ్రీ నెంబరు ప్రదర్శించకపోవడం వంటి అంశాలను గుర్తించాం. ఫెర్టిలైజర్ షాపులపై కూడా తనిఖీలు నిర్వహించాం. వాటిలో ఎంఆర్‌పి రేట్లకంటే అధిక ధరలకు గ్రోమోరు ను విక్రయించడాన్ని గుర్తించి భారీ ఎత్తున జరిమానా విధించాం.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఏలాంటి లోపాలను గుర్తించారు?

ఆర్‌విఇఒ : ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో భారీ ఎత్తున తనిఖీలను నిర్వహించాం. ఇందులో డాక్టర్లు అటెండెన్సు రిజిస్టర్లు, మందుల స్టాకు రిజిస్టర్లు సరిగా నిర్వహించకపోవడం, వాటిని అప్‌డేట్ చేయకపోవడం, మరికొన్ని చోట్ల కాలం చెల్లిన మందులనూ అక్కడ గుర్తించాం. ఎసిబి టోల్ ఫ్రీ నెంబరు డిస్‌ప్లే బోర్డులను ప్రదర్శించకపోవడం వంటి అంశాలను గుర్తించాం.

శాఖ సేవల గురించి ప్రజల్లో ఎలాంటి అవగాహనను కల్పిస్తున్నారు?

ఆర్‌విఇఒ : జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు శాఖ సేవలను గురించి ప్రజల్లో అవగాహనను పెంపొందించడానికి జిల్లాలో విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహిస్తూన్నాం. అందులో భాగంగా జిల్లాలో విద్యార్థుల్లో అవగాహన సదస్సులు, అవగాహనా ర్యాలీలను నిర్వహించాం. వకృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించాం.



రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు-జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

ప్రజాశక్తి - కర్నూలు క్రైం :



రోడ్డుభద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని, జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. అక్టోబర్ 30నుంచి నుండి నవంబర్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు తీసుకున్న చర్యల వివరాలను ఆదివారం విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 312 కేసులు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 1,866 కేసులు, మైనర్ల పై 3 కేసులు, ఒన్ వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 39 కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారి పై 139 కేసులు, ఎలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారిపై 2,062 కేసులు, అతి వేగంతో వెళ్లిన వాహనాల పై 499 కేసులు, ఓవర్ లోడ్‌తో వెళ్ళిన వాహనాలపై మోటారు వాహనాల చట్టం కింద 91 కేసులు, ట్రిబుల్ రైడింగ్ సంబంధించి 195 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహానాలపై 93 కేసులు, రాంగ్ పార్కింగ్ చేసిన త్రీవీలర, ఫోర్ వీలర్ వాహానాల పై 308 కేసులు, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై 142 కేసులు నమోదు చేశామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్ క్రింద 2 కేసులు, మొత్తం 5 లక్షల 58 వేల ఈ-చలనాలు పెండింగ్ లో ఉన్నాయని ఈ వారంలో 11,687 ఈ-చలనాలను (రూ. 29 లక్షల 49 వేలు) రికవరీ చేశామన్నారు.

పత్తికొండను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతానని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. ఎమ్మెల్యే తన మూడేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టబోయే పనులను ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

మూడేళ్ల పదవీకాలము సంతప్తికరంగా ఉందా?

శ్రీదేవి:ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. మూడేళ్లలో ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు లబ్ది పొందారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరింది. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వెళ్ళితే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

మూడేళ్ల కాలంలో ఎలాంటి అభివద్ధి పనులు చేశారు?

శ్రీదేవి: ప్రధానంగా నియోజకవర్గంలో చెరువుల నింపే కార్యక్రమం,కృష్ణగిరి రిజర్వాయర్ నుండి మంచినీటి సరఫరా, పత్తికొండ మండలంలోని హోసూరు నుంచి మొలగవల్లి కొట్టాలకు రహదారి నిర్మాణం, పత్తికొండ పట్టణంలో రోడ్ల విస్తరణ, కోట్లాది రూపాయలతో గ్రామలకు రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేశాం.

నియోజకవర్గంలో చెరువులు నింపే కార్యక్రమం ఎంతవరకు వచ్చింది?.

శ్రీదేవి: పత్తికొండ, డోన్ నియోజకవర్గంలో 68 చెరువులు నింపే కార్యక్రమం పనులు జరుగుతున్నాయి. దాదాపుచాలా చెరువుల్లో పనులు పూర్తి కానున్నాయి.

పత్తికొండలో ట్రాఫిక్ పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీదేవి: పత్తికొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లు విస్తరణ కార్యక్రమం చేపట్టాం. రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టేందుకు ప్రత్యేకంగా జీవోను తీసుకొచ్చాం. అక్రమ కట్టడాలను తొలగిస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది.

మీతో పాటు మీ అనుచరులు భూకబ్జాలకు పాల్పడుతూన్న ఆరోపణలు మాట నిజమేనా?

శ్రీదేవి: ప్రతిపక్ష పార్టీ నాయకులు తాను చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తన అనుచరులను భూ కబ్జాలకు పాల్పడితే సహించను.

మీ జీవితంలో మరిచిపోలేని సంఘటనలు?

శ్రీదేవి: తన భర్త నారాయణరెడ్డి మృతి చెంది దుఃఖంలో ఉన్న సమయంలో తమ కుటుంబాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండగా నిలవడంతో పాటు తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ప్రోత్సహించడం మరిచిపోలేని సంఘటన.

మీకు ఇష్టమైన నాయకులు?

శ్రీదేవి: కీర్తిశేషులు మాజీ ముఖ్య మంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి, భర్త నారాయణరెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.

బయోడేటా: కంగాటి శ్రీదేవి భర్త కంగాటి చెరుకులపాడు నారాయణరెడ్డి

విద్యార్హత: డిగ్రీ, **కుమారులు**: రామ్మోహన్ రెడ్డి బిటెక్

కూతురు: డాక్టర్ స్నేహ ఎండి, పలమానాల జిస్ట్

పుట్టిన తేదీ:7-11-1971

తొలగించిన వారికి ఉద్యోగాలివ్వాలి

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ఏఐటియుసి వినతి

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను అన్యాయంగా 107 మందిని తొలగించారని, తొలగించిన కార్మికుల విధుల్లోకి తీసుకోవాలని ఏఐటియుసి నాయకులు ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గత రెండు వందల పది రోజులుగా కార్మికుల నిరాహార దీక్షలు చేస్తున్నారని , తొలగించిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్,ఖాదర్ బాషా,భార్గవ్ లు ఆదివారం బేతంచర్లలో మంత్రి నివాసంలో వినతి పత్రం సమర్పించారు. ఎస్ మనప్ప మాట్లాడుతూ ఏడు నెలలుగా ఉద్యోగాలు కోల్పోయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వారి కుటుంబాల వీధిన పడ్డాయని కుటుంబాల,పోషణకు అనేక ఇబ్బందులు పడుతున్నారని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా కలెక్టర్ వేసిన రిపోర్టులో కూడా 18 ,20 సంవత్సరాలు పని చేసిన ఉద్యోగులను తీసివేయడం వలన వారు ఇతర ఉద్యోగాలు పోవడానికి ఉద్యోగ పరిమితి చాలామందికి దాటిపోయిందన్నారు. మంత్రి బుగ్గన మాట్లాడుతూ వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు కలెక్టర్‌కు చెప్పానని మంత్రి హామీ ఇచ్చారు.



ఆర్థిక మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎఐటియుసి నాయకులు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లు

ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్

ప్రజాశక్తి-కోడుమూరు :

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. ఆదివారం కోడుమూరు మండలం కల్లపరి గ్రామంలోరూ. 1కోటి 45 లక్షలతో ఫేస్-2 నాడు నేడు నిధులతో 9 గదులకు భూమి పూజ చేశారు. కల్లపరికి ఎమ్మెల్యే చేరుకోగానే స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లపరి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కోసం స్థానిక వైసిపి నాయకులు చాలా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రంగమ్మ, చైర్మన్ రామచంద్ర ఎంపిటిసి లతమ్మ, ఫైనాన్స్ డైరెక్టర్ విజయ్ యాదవ్, మార్కెట్ డైరెక్టర్ ఇమానుయేల్, వైసిపి నాయకులు పురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , మల్లికార్జున, వెంకటేశ్వర్ రెడ్డి, గుంటన్న, మనోహర్, మాదన్న, ఈరన్న, జీవన్, ప్రభాకర్ పాల్గొన్నారు.



నాడు-నేడు పనులకు శంకుస్థాపన చేస్తున్న డాక్టర్ సుధాకర్

10న కలెక్టరేట్ ముందు పత్తిరైతుల ధర్నా

జయప్రదానికి ఎపి రైతుసంఘం పిలుపు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఈనెల 10న కలెక్టరేట్ ముందు నకిలీ పత్తివిత్తనాలతో నష్టపోయిన రైతులతో ధర్నా చేయనున్నామని, అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. ఆదివారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో రైతు కురువ శివ రాముడు పత్తి పొలాన్ని ఎపి రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.నాగన్న, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్.మధుసూదన్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మల్లేష్, సిఐటియు నాయకులు మాసుంబాషలు పాల్గొన్నారు. జి.రామకృష్ణ మాట్లా డుతూ నకిలీ పత్తి విత్తనాలను ప్రైవేటు కంపెనీలు యథేచ్ఛగా రైతులకు అమ్మి కోట్ల రూపాయల కొల్లగొడుతున్నారన్నారు. రైతులు మాత్రం పత్తి పంట వేసి అప్పులు చేసి దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలపైన గత సంవత్సరం ఉన్నతాధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లి కంపెనీలపైన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశామన్నారు. అయినా ప్రభుత్వం కంపెనీలపైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలు వివిధ రాష్ట్రాల నుండి ప్రాంతాల నుండి తెచ్చి జిల్లాలో యథేచ్ఛగా రైతులకు అమ్మారని అన్నారు. ఒక నన్నూరు గ్రామంలోనే దాదాపు 200 మంది రైతులు 1500 నుండి 2000 ఎకరాలలో సాగు చేశారని తెలిపారు. ఇలా జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో రైతులు విత్తనాలను నాటి మోసపోయారని, పైరు ఏపుగా పెరిగినా కాయలు రాలేదన్నారు. వచ్చిన కాయలు ఎర్ర దుమ్ము తెగులు తగిలి రాలిపోతున్నాయని, తీవ్రంగా రైతులు నష్టపోయారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జిల్లా వ్యాప్తంగా ఏఏ కంపెనీలు ఎంతమంది రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చారో పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ ముందు నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. నష్టపోయిన రైతులందరూ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాను జయప్రదం చేయాలన్నారు. బషీర్, సిద్దయ్య, నూర్‌బాష, చిన్నమద్దయ్య పాల్గొన్నారు.



నన్నూరులో పత్తిపంటను పరిశీలిస్తున్న రామకృష్ణ, తదితరులు

గ్రామాల అభివద్ధి వైసిపి ధ్యేయం

మాజీ సర్పంచి హనుమంతు

ప్రజాశక్తి-తుగ్గలి



గ్రామాల అభివృద్ధి వైసిపి లక్ష్యమని మాజీ సర్పంచి వైసిపి సీనియర్ నాయకులు శభాష్‌పురం హనుమంతు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అన్ని గ్రామాలలో పలు సంక్షేమ పథకాలను అందించామన్నారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు, తాగునీటి సమస్య, బిటీ రోడ్లు వేయించిన ఘనత పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి దక్కిందన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా పత్తికొండ నుంచి శ్రీదేవి వేదిక మెజార్టీతో విజయం సాధిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. దివంగత నేత చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలను ఎమ్మెల్యే శ్రీదేవి కొనసాగించడం హర్షించ దగిన విషయమన్నారను.

స్థల దాత పేరు చిరస్థాయిగా నిలిచింది

- వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

మండలంలోని పరమాన్ దొడ్డి తండా గ్రామంలో 1974లో పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందజేసిన కృష్ణారెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచి పోయిందని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. ఆదివారం పి.తండా గ్రామంలోని ఎస్ఎంకెవి ప్రభుత్వ పాఠశాలలో రూ.3 కోట్లతో నాడు-నేడు పథకం కింద పాఠశాల అదనపు గదులు, ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న క్రీడా పోటీలను ఎమ్మెల్యే తిలకించారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఎంఇఒ మోహనుద్దీన్, కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంత్, ఛైర్మన్ భీమయ్య, సర్పంచి విజయభారతి, ఎంపిటిసి ఈరన్న, నాయకులు మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, మాజీ జడ్పిటిసి బాలయ్య పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


మాట్లాడుతున్న వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ

రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ కమిటీ వేసి పేదలకు భూములు పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ కోరారు. ఆదివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో వ్యకాస మండల మహాసభ ఎస్.తిమ్మన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో నవరత్నాలు తప్ప మరో రత్నం లేదని తెలిపారు. పశ్చిమ ప్రాంతం నిత్యం కరువు ప్రాంతమని, ఈ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తే వ్యవసాయ కూలీలకు పనులు దొరుకుతాయని చెప్పారు. ప్రభుత్వం ప్రాజెక్టులపై శ్రద్ధ చూపడం లేదన్నారు. చాలా గ్రామాల్లో ప్రభుత్వ బంజరు భూములు అన్యాక్రాంతమయ్యాయని తెలిపారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా 60:40 నిష్పత్తిలో ఆక్రమిస్తున్నారని చెప్పారు. వాటిని అరికట్టి అసైన్డ్ కమిటీ ద్వారా భూమి లేని పేదలకు భూములు ఎందుకు పంచకూడదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేసి భూములు పంచాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా ఏసేపు, కార్యదర్శిగా ఎస్.తిమ్మన్న, 12 మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు

- స్వామివారిని దర్శించుకున్న మంత్రి సోదరుడు

ప్రజాశక్తి- దేవనకొండ :


పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాసులు

మండలంలోని కుంకనూరు గ్రామంలో దస్తగిరి స్వాముల 5వ ఉరుసు ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు, దేవరగట్టు ఆలయ కమిటీ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు హాజరై స్వామివారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఆయనకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. జడ్పిటిసి కిట్టు, వైసిపి మండల నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎంపిటిసి ఉషారాణి, సర్పంచి భర్త గొల్ల రామాంజనేయులు, వైసిపి కుంకనూరు నాయకులు మల్లిరెడ్డి, తలారి రంగన్న, రామప్ప, పరమేష్, వెంకటాపురం రామాంజనేయులు, కిషోర్, రాజు, జగదీష్ పాల్గొన్నారు.

8న అంగన్వాడీ జిల్లా మహాసభలు

- యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్


మాట్లాడుతున్న గోవర్ధనమ్మ

ఈనెల 8న ఆదోని పట్టణంలో జరిగే అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సభలను జయప్రదం చేయాలని అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి.గోవర్ధనమ్మ, సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.రాముడు కోరారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించడం లేదని విమర్శించారు. బి.లత, యు.అరుణ, శైలజ, నాగలక్ష్మి, నాగేశ్వరమ్మ, హేమలత, లక్ష్మి పాల్గొన్నారు.

ముదురుతున్న ముద్ద గడ్డ వ్యాధి

- పశువుల వైద్యశాలలో మందుల కొరత
- ప్రయివేట్‌లో కొనుగోలు చేస్తున్న పశువుల యజమానులు

ప్రజాశక్తి - ఆస్పరి

పశువుల ఆరోగ్య భద్రత కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు ఆర్భాటంగా చెబుతున్నాయి. మాటలు ఆచరణకు ఆమడ దూరంలో ఉన్నాయి. పశువులు అనారోగ్యం బారినపడి పశు కేంద్రాలకు వెళితే మందులు ప్రయివేట్‌లో కొనుగోలు చేసే దుస్థితి నెలకొంది.



ఆస్పరి ప్రాంతీయ పశువైద్యశాల

ప్రస్తుతం ఎద్దులు, ఆవులు, గొర్రెలకు ముద్దగడ్డ వ్యాధి వ్యాపిస్తోంది. ప్రభుత్వ వైద్యశాలలో మందులు లేకపోవడంతో పశువుల యజమానులు ప్రయివేట్ మెడికల్ షాపులో కొనుగోలు చేసి వేలాది రూపాయలు పోగొట్టుకోవాల్సి వస్తోంది. పశువుల వైద్యశాలలో సరిపడ మందులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ముద్దగడ్డ వ్యాధి సోకి పశువులకు మందులు లేక ప్రయివేట్ మెడికల్ షాపుల్లో రైతులు కొని తెచ్చి కాంపౌండర్ ద్వారా పశువులకు వేస్తున్నారు.

ముదురుతున్న ముద్దగడ్డ వ్యాధి

ఆస్పరి మండలంలో 5,914 ఎద్దులు, 2,419 ఆవులు, 30,962 గొర్రెలు, 13,865 మేకలు ఉన్నాయి. మండలవ్యాప్తంగా ఆస్పరితో పాటు ఆరు గ్రామాల్లో పశు వైద్య కేంద్రాలు ఉన్నాయి. ఎద్దులకు, ఆవులు యదల, కాలు, కడుపు భాగాల్లో వాపు వచ్చి పశువులు కుంగిపోతాయి. ఆస్పరితో పాటు బిణిగేరి, కారుమంచి, ఐనేకల్లు, బిల్లేకలు తదితర గ్రామాల్లో ముద్ద గడ్డ వ్యాధి విజృంభించాయి. మండలవ్యాప్తంగా ఇప్పటి వరకు 10 పశువులకు పైగానే మృతి చెందాయి.

ప్రయివేట్‌లో మందులు కొనుగోలు

ముద్ద గడ్డ వ్యాధి బారిన పడిన పశులకు ప్రభుత్వ వైద్యశాలలో మందులు లేకపోవడంతో ప్రయివేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. వ్యాధి వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా 'గోట్ ఫాక్స్ వ్యాక్సిన్' వేయించుకోవాలి. వ్యాధి బారిన పడిన పశువులకు 7 రోజుల పాటు వరుసగా యాంటీ బయోటిక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఒక్కో పశువుకు వారం రోజుల పాటు వైద్యం అందించాలంటే రూ.4 వేల దాకా వెచ్చించాల్సి ఉంటుంది. గోట్ ఫాక్స్ వ్యాక్సిన్ మాత్రం పశు వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయి.

ప్రయివేట్ మెడికల్ స్టోర్‌లో కొనుగోలు చేశాం

- నరసన్న, ఆస్పరి



ముద్దగడ్డ వ్యాధితో పశువులు విలవిల్లాడుతుంటే ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాను. వ్యాధికి సంబంధించిన మందులు లేవంటే ప్రయివేట్ మెడికల్ స్టోరులో కొనుగోలు చేశాను. 7 రోజులు వరుసగా యాంటీ బయోటిక్స్ ఇచ్చేందుకు రూ.4 వేల దాకా ఖర్చు చేశాను.


సంఘీభావం తెలుపుతున్న ఉపాధ్యాయులు

సమస్యల పట్ల స్పందించే వారిని ఎన్నుకుందాం

- యుటిఎఫ్, ఎస్‌టియు నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

నిరుద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన కలిగి గళమెత్తి పరిష్కార దిశగా పోరాడే వారినే చట్టసభలకు పంపుదామని ఎస్‌టియు, యుటిఎఫ్ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీల అభ్యర్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌టియు, యుటిఎఫ్, రుటా, ప్రజాసంఘాలు బలపరచిన ఉద్యమ నాయకులు ఉపాధ్యాయ సిట్టింగ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా, పోతుల నాగరాజును పట్టభద్రుల ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి పాటుపడే ఉద్యమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఓటరు నమోదుకు ఇంకా సమయం ఉందని, అరులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్‌టియు, యుటిఎఫ్ నాయకులు నాగరాజు, కృష్ణమూర్తి, లోక్య నాయక్, గాదిలింగప్ప, సునీల్ రాజ్ కుమార్, వీరచంద్ర యాదవ్, శ్రీనివాసులు, సుంకన్న, రామాంజి, సుధాకర్, గిరిబాబు, ప్రజాసంఘాల నాయకులు శేషఫణి, ఈరన్న, లక్ష్మన్న, శ్రీరాములు గౌడ్, శ్రీను పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన

- గ్యారెమీకి హాజరైన కోట్ల కుటుంబం

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్రంలో రౌడీల పాలనతో పరిపాలన అరాచకంగా మారి పరాకాష్టకు చేరిందని టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం మండలంలోని పెద్దనేలటూరు గ్రామంలో గ్యారెమీ కార్యక్రమం నిర్వహించారు. కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, ఆయన సతీమణి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, కుమారుడు రాఘవేంద్ర రెడ్డి హాజరై వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సందడి చేశారు. గ్రామంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు, టిడిపి నాయకులు కె.పరమేశ్వర రెడ్డి హజరత్ శ్రీదస్తగిరి స్వామి గ్యారెమీ పండుగను నిర్వహించారు. ఆయన ఆహ్వానం మేరకు కోట్ల కుటుంబంతో కలిసి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక నందిగామలో ఆయనపై రాళ్లతో దాడి చేయించారని మండిపడ్డారు. ఈ దాడి జగన్ ప్రభుత్వ పాలనకు పరాకాష్ట అని తెలిపారు. టిడిపి కోడుమూరు నాయకులు మధుసూదన్ రెడ్డి, హేమాద్రి రెడ్డి, కోట్ల కవితమ్మ, సిబి.లత, సర్పంచి భాగ్య రత్నమ్మ, టిడిపి ఎమ్మిగనూరు నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, జి.అల్తాఫ్, అడ్వకేట్ కెటి.మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ హరి ప్రసాద్ రెడ్డి, బూదూరు రాఘవేంద్ర రెడ్డి, టిడిపి గోనెగండ్ల మండల నాయకులు ప్రభాకర్ నాయుడు, గోనెగండ్ల సర్పంచి హైమావతి, అల్వాల సర్పంచి బాషా, కులుమాల సర్పంచి బుడ్డన్న, గోనెగండ్ల మాజీ సర్పంచి రంగముని, గంజహళ్లి పెద్ద లక్ష్మన్న, బాబు నాయుడు, యూనుస్, చిన్న నేలటూరు నాగన్న, కైరవాడి మహబూబ్ బాషా పాల్గొన్నారు.


హాజరైన కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కుటుంబం

నాసిరకం పత్తి విత్తనాలు అమ్మిన డీలర్లపై చర్యలు తీసుకోవాలి

- మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ సూరం భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

నకిలీ పత్తి విత్తనాలు విక్రయించి రైతులను నట్టేట ముంచిన డీలర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్లు మధిరె భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ఎల్‌సి నీటి సంఘం మాజీ అధ్యక్షులు రామస్వామి అధ్యక్షతన వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో నాసిరకం పత్తి విత్తనాలు సాగు చేసి నష్టపోయామని గతవారం రోజుల నుంచి వందలాది మంది రైతులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. చర్యలు తీసుకోవడంలో అధికారులు, పాలకులు విఫలం చెందారని విమర్శించారు. రైతులంటే అంత నిర్లక్ష్యమా అంటూ ప్రశ్నించారు. రైతులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఇంటిని ముట్టడించి ఆందోళన చేశారని, న్యాయం చేస్తామని అందరూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వారం గడిచినా శాస్త్రవేత్తలు, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు పంట పొలాలను పరిశీలించలేదని తెలిపారు. శనివారం ఆదోనిలో జరిగిన సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాంతోపాటు డివిజన్‌లోని ఐదుగురు ఎమ్మెల్యేలకు, కలెక్టర్‌కు విన్నవించాలని రైతులు రెండు గంటల సేపు ధర్నా చేసినా ఎవరూ పట్టించుకోలేదని చెప్పారు. దీని ఆంతర్యం ఏమిటని నిలదీశారు. మంత్రి, ఎమ్మెల్యేలు దీనిపై సమావేశంలో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ వద్ద రైతులతో కలిసి వైసిపికి చెందిన చిన్నహరివాణం సర్పంచి రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి వీరేష్ రెడ్డిలు, నాయకులు ఆందోళన చేశారని తెలిపారు. వారికి కూడా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో విచారం వ్యక్తం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాసిరకం పత్తి విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలు, డీలర్ల లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మన్ ఫక్రుద్దీన్, టిడిపి నాయకులు సోమశేఖర్ రెడ్డి, రాముడు, బసాపురం సుధాకర్ చౌదరి, ఫక్కీరప్ప, మల్లేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు


రాజా సాహెబ్ నగర్‌లో నిర్మించిన డ్రెయినేజీ

వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి

- వైసిపి వార్డు ఇన్‌ఛార్జీ మల్లికార్జున

ప్రజాశక్తి - ఆదోని

మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నామని వైసిపి 25వ వార్డు ఇన్‌ఛార్జీ నాయకులు కురువ మల్లికార్జున తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. వెంకన్నపేట, పోలీసు క్వార్టర్స్, నారాయణగుంత, రాజా సాహెబ్ నగర్ ప్రాంతాల్లో రోడ్లు, డ్రెయినేజీ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. సుమారు రూ.50 లక్షలతో రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. నాడు-నేడు కింద మున్సిపల్, నెహ్రూ మెమోరియల్ హై స్కూళ్లలో సుమారు రూ.5 కోట్లతో 24 అదనపు గదుల నిర్మాణం జరుగుతోందన్నారు. కాలనీ వాసులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. వైఎస్ఆర్ పింఛన్లు 220, వైఎస్ఆర్ చేయూత 109, వాహన మిత్ర 13, కాపు నేస్తం 19, ఈబీసీ నేస్తం 5, వైఎస్ఆర్ బీమా 419 మందికి చేయించామన్నారు. నారాయణ గుంత ఏరియాలో వన్ టైం సెటిల్‌మెంట్ ద్వారా 92 ఇళ్లకు హక్కు పత్రం ఇప్పించామని తెలిపారు. టిడ్కో ద్వారా 41 మందికి ఇళ్లు మంజూరు, 315 మందికి జగనన్న కాలనీలో ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయించామని చెప్పారు.



వైఎస్ఆర్ సున్నా వడ్డీ కింద 62 పొదుపు గ్రూపులకు లక్షలాది రూపాయలు ప్రయోజనం కలిగిందన్నారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, యువ నాయకులు మనోజ్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ శాంతి సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వివరించారు.

మంచి నాయకులు చంద్రశేఖరాచారి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం మాజీ వైస్ ఎంపిపి చంద్రశేఖరాచారి మంచి నాయకులని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి సోదరులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన చంద్రశేఖరాచారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి హయాంలో మంత్రాలయం వైస్ ఎంపిపిగా పని చేశారని, మంచి నాయకుని కోల్పోయామని తెలిపారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, రాఘన్న, వట్టేప్పగారి నరసింహులు, మేకల నరసింహులు, రామకృష్ణ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న పాలకుర్తి శ్రీనివాసులురెడ్డి

ఆదోని ప్రభుత్వాస్పత్రిలో డెంగీ నిర్ధారణ సదుపాయం

- యూనిట్ హెల్త్ ఆఫీసర్ మంజునాథ్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఏరియా ప్రభుత్వాస్పత్రిలో డెంగీ నిర్ధారణ సౌకర్యం అందుబాటులో ఉందని, రోగులు సద్వినియోగం చేసుకోవాలని యూనిట్ హెల్త్ ఆఫీసర్ మంజునాథ్ తెలిపారు. ఆదోని పట్టణంలో 21వ వార్డు శివశంకర్ నగర్‌లో డెంగీ నుంచి కోలుకున్న చిన్నారి రంగయ్య నివసిస్తున్న ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డెంగీ దోమ వృద్ధి కాకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాత టైర్లు, పూల కుండీలు, కూలర్లలో దోమలు ఎక్కువగా వృద్ధి చెందే అవకాశం ఉందని, తరచుగా శుభ్రం చేస్తూ ఉండాలని సూచించారు. ఆదోని పరిసర ప్రాంతాల్లో 4 డెంగీ కేసులు నిర్ధారణ అయ్యాయని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో డెంగీ లక్షణాలు మాత్రమే తెలుస్తాయన్నారు. కర్నూలు, నంద్యాల, ఆదోని ప్రభుత్వాస్పత్రుల్లో మాత్రమే డెంగీ నిర్ధారణ సదుపాయం అందుబాటులో ఉందన్నారు. డెంగీ దోమల నివారణకు బాధితుని ఇంటి పరిసరాల్లో బ్లీచింగ్, క్లోరినేషన్ చర్యలు చేపట్టామని తెలిపారు.

వైసిపిలో కురువలకు పెద్దపీట

- వైస్ ఎంపిపి నరసింహులు

ప్రజాశక్తి - చిప్పగిరి

వైసిపి ప్రభుత్వంలో కురువలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అన్ని పదవుల్లో సమ ప్రాధాన్యత ఇస్తున్నారని వైస్ ఎంపిపి నరసింహులు తెలిపారు. ఆదివారం చిప్పగిరి వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ సహకారంతో నంచర్ల గ్రామంలో ఒక బేల్దారిగా పనులు చేసుకుంటున్న తాను వైస్ ఎంపిపిగా పదవి బాధ్యత చేపట్టేలా చేశారని తెలిపారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో హోళగుంద మండలానికి చెందిన ఒక సాదాసీదా మహిళ బుజ్జమ్మకు జడ్పి వైస్ ఛైర్మన్‌గా పదవి ఇచ్చారన్నారు. అలాగే రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్‌గా, జడ్పిటిసిగా కురువలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. మునుపెన్నడూ ఏ ప్రభుత్వంలో కూడా కురువలను గుర్తించలేదన్నారు.

పొలాల రహదారులు అస్తవ్యస్తం

- గ్రామ సమీపంలో ఉన్న పొలాలకూ 8 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుంది

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో పొలాల వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. రోడ్లు సరిగా లేకపోవడంతో పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి పనుల కింద రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

ఉపాధి హామీ పనుల కింద రూ.కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వాలు రైతులకు ఉపయోగకరంగా ఉన్న పనులు చేపట్టడం లేదు. చిప్పగిరి మండలం నగరడోనా, రామదుర్గం, బెల్డోన, నేమకల్లు తదితర గ్రామాల్లో పొలాలకు వెళ్లాలంటే సరైన రహదారులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఉపాధి హామీ పనుల కింద చేపట్టాలి

ఈఏడాది అధిక వర్షాలతో పొలాలకు వెళ్లే రహదారులన్నీ వంకలను తలపిస్తున్నాయి. మండలంలో ఎక్కువ భాగం నల్లరేగడి భూములు కావడంతో రబీ సీజన్‌లో పప్పు శనగ విత్తనం వేసే రైతులకు ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు పోవడానికి వీలు లేకుండా రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. ఎవరో ఒక రైతు ధైర్యం చేసి ట్రాక్టర్‌నో, ఎద్దుల బండినో వంకల్లో వెళ్లి బురదలో ఇరుక్కొని నానా అవస్థలు పడాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. నేమకల్లు గ్రామంలో సంగాలకు వెళ్లే రహదారి తప్ప మిగతా రహదారుల్లో ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు, మనుషులు వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలుపుతున్నారు. ద్విచక్ర వాహనం వెళ్లేందుకు కూడా వీల్లేకుండా ఉంది.


వంకలుగా తయారైన నేమకల్లులోని పొలాల రహదారులు

8 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుంది : రైతు రామచంద్ర

గ్రామ సమీపంలోని మా పొలమంతా ఉంది. పొలానికి ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు వెళ్లేందుకు వీల్లేకుండా రహదారి అంతా వంకలా తయారయింది. పొలం ఒక కిలోమీటరు దూరంగా ఉన్నా 8 కిలోమీటర్లు ప్రయాణం చేసి పొలానికి వెళ్లాల్సి వస్తోంది. వేసవిలో రహదారులకు మరమ్మతులు చేపట్టి చిన్న చిన్న కల్వర్టులు, బ్రిడ్జిలు నిర్మించాలి.

ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు

- పాదయాత్ర హామీలు 98 శాతం అమలు
- సంబరాల్లో వైసిపి యువనేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర నేటికీ ఐదేళ్లు పూర్తి చేసుకుందని వైసిపి యువనేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు యువ నేత ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్‌లో వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, మండల నాయకులు మాధవరం రామకృష్ణా రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రెడ్డి మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసినట్లు తెలిపారు. వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, జడ్పిటిసి మజ్జిగ గోవిందమ్మ కుమారుడు రోగప్ప పాల్గొన్నారు. **ఆస్పరిలో** వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, జడ్పిటిసి దొరబాబు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, వైసిపి కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సిఇఒ అశోక్, నాయకులు తిమ్మప్ప, శివారెడ్డి, విజయ్ కుమార్, వీరేష్, శివ, బాలరాజు, శ్రీరాములు, రంగన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపిపికి నివాళి : అనారోగ్యంతో మృతి చెందిన మంత్రాలయం మాజీ వైస్ ఎంపిపి చంద్రశేఖరాచారి మృతదేహానికి ప్రదీప్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు. అనంతరం హైదరాబాద్ నుంచి మంత్రాలయంలోని సంత మార్కెట్ వద్దకు చేరుకున్న చంద్ర శేఖరాచారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


మంత్రాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


ఆస్పరిలో...


నిలబడిన ఆర్‌టిసి బస్సును తోస్తున్న ప్రయాణికులు

మొరాయిస్తున్న ఆర్‌టిసి బస్సులు

- ఆందోళన చెందుతున్న ప్రయాణికులు

ప్రజాశక్తి - హోళగుంద

ఆదోని ఆర్‌టిసి బస్సులు ఎక్కడ పడితే అక్కడ మొరాయిస్తున్నాయి. 'జర బస్సును తోయండి' అంటూ కండక్టర్, డ్రైవర్లు ప్రయాణికులను వేడుకుంటున్న సంఘటన ఆదివారం హోళగుంద సిద్ధేశ్వర రైస్ మిల్ దగ్గర చోటుచేసుకుంది. కాలం చెల్లిన డొక్కు ఆర్‌టిసి బస్సులను నడిపి పదేళ్ల క్రితం అప్పటి ఆర్‌టిసి మేనేజర్ అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం ఆదోని డిపో బస్సులకు బ్రేకులు సక్రమంగా ఉన్నా గేర్లు సక్రమంగా పడవు. స్పీడు అంతంత మాత్రమే. మండల కేంద్రానికి చేరుకునే ప్రతి రోడ్డు గుంతలమయంగా ఉన్నాయి. బస్సులు ఎక్కడపడితే అక్కడ ఆగిపోయి మొరాయిస్తున్నాయి. గమ్యస్థానానికి చేరుకునేలోపు ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రతి రెండు, మూడు రోజులకోసారి ఈ మార్గంలో బస్సులు మొరాయించడం వల్ల దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదోని ఆర్‌టిసి మేనేజర్ స్పందించి రోడ్లు సక్రమంగా లేని మండలాలకు, గ్రామాలకు కండిషన్ బస్సులను నడిపి ప్రయాణికులు అసౌకర్యానికి గురి కాకుండా చూడాలని కోరుతున్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి ఉద్యమం

- వ్యకాస జిల్లా అధ్యక్షులు లింగన్న

ప్రజాశక్తి - మంత్రాలయం

వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి కలిసి ఉద్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.లింగన్న, సహాయ కార్యదర్శి తిక్కన్న తెలిపారు. ఆదివారం స్థానికంగా సమావేశం ఏర్పాటు చేశారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలైన ధరల పెరుగుదల, ఉపాధి, ఇళ్ల స్థలాలు, మౌలిక సదుపాయాలు లాంటి సమస్యలను ప్రస్తావించారు. వ్యకాస నాయకులు టి.ప్రాణేష్ అధ్యక్షతన జరిగిన వ్యకాస మహాసభలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపైన భారాలు వేయడమే పనిగా పెట్టుకుని కూలీలకు తీరని అన్యాయం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అరులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంచడం లేదని తెలిపారు. మండలంలో వేల ఎకరాలు ఉన్న మఠం భూములు, తక్కువ ధరకు కౌలుకు ఇవ్వాలని కోరారు. అనంతరం వ్యకాస కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా టి.ప్రాణేష్, అధ్యక్షులుగా టి.వెంకటేష్, మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

'దౌర్జన్యాలు సాగనివ్వం'

ప్రజాశక్తి - కౌతాళం


మాట్లాడుతున్న నాయకులు


నియోజకవర్గంలో దౌర్జ న్యాలు సాగనివ్వ బోమని హైకోర్టు సీనియర్ న్యాయవాది, బిజెపి ఆదోని ఇన్‌ఛార్జీ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హాల్వి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఈడిగ హనుమంతు గౌడ్, దేవ రెడ్డి, రామాంజనేయులు, కుచ్చు నాగరాజు, కుచ్చు రవితో పాటు మరి కొంతమంది పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. అంతకుముందు పురుషోత్తం రెడ్డికి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. శివ కుమార్ గౌడ్, శ్రీనివాసులు, దర్గా మహబూబ్ బాష, వెంకట్ రెడ్డి, చిరుతపల్లి ఈరన్న పాల్గొన్నారు.

వాహనాల వేలం వాయిదా

ఆదోని : పట్టణంలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం వాయిదా వేసినట్లు వన్ టౌన్ సిఐ విక్రమ్ సింహ ఆదివారం తెలిపారు. ప్రస్తుతం లోక్ అదాలత్ కేసులపై దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. వాహనాల వేలానికి మరోసారి అనుమతి ఇవ్వాలని డీఎస్పీ వినోద్ కుమార్ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌ను కోరినట్లు తెలిపారు. ఎస్పీ పరిశీలించి ఒప్పుకున్నార న్నారు. ఈనెల 14 నుంచి

సైబర్ మాయ

- ఆశ చూపే మెసేజ్‌లు ఎర
- స్పందిస్తే ఖాతా ఖాళీ



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మీకు కారు కావాలా.. దాని వాల్యూకి సరిపడా డబ్బు కావాలా అనే ఆఫర్‌కి టెమ్ట్ అయ్యారో సైబర్ వలలో చిక్కుకున్నట్టే. లక్కీడ్రా తగిలిందంటూ వచ్చిన మెసేజ్‌కు రిప్లై ఇచ్చారో మీ అకౌంట్ ఖాళీ అయినట్టే. షాపింగ్ చేసినందుకు కూపన్ వచ్చిందని ఫోన్ చేస్తే మీ వివరాలు చెప్పారో జేబుకు చిల్లుపడినట్టే. అడ్డంగా తినమరిగిన సైబర్ నేరగాళ్లు అనేక దారులను వెతుక్కుంటున్నారు. రోజుకో విధంగా పూటకో ప్లాన్ వేసి మోసాలకు తెగబడుతున్నారు. తాజాగా సరికొత్త ఉపాయంతో సమాజంలోకి చొరబడుతున్నారు సైబర్ మాయగాళ్లు...

డిజిటల్ లావాదేవీలు అధికంగా జరుగుతున్నాయి. ఇ-కామర్స్ సంస్థల్లో కొనుగోళ్లు, దుకాణాల్లో చెల్లింపులు అన్నీ డిజిటల్‌లోనే జరుగుతున్నాయి. ఇదే అదనుగా మోసగాళ్లు బ్యాంకింగ్ యాప్‌లే లక్ష్యంగా కొత్త వైరస్‌లను సృష్టించి, మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. ఈ వైరస్‌ల లింకులను ఒక్కసారి క్లిక్ చేస్తే చాలు.. ఫోన్‌లో ఉన్న బ్యాంకింగ్ యాప్‌ల సమాచారం నేరగాళ్లకు చేరిపోతోంది. ఇప్పుడు తాజాగా మరో కొత్త వైరస్ వచ్చింది. ఇప్పటి వరకు మెసేజ్‌ల ద్వారా బురిటీ కొట్టించిన సైబర్ కేటుగాళ్లు ఇప్పుడు ఏకంగా వైరస్‌లను సృష్టించి జనాల ఫోన్లలోకి వదులుతున్నారు. సోవా పేరుతో ఒక వైరస్ మొబైల్ ఫోన్లలోకి జొరబడుతోంది. క్షణాల్లో ఫోన్ హాక్ అవుతుంది. డాటా మొత్తం సైబర్ నేరగాళ్లకు చేరుతుంది. అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు హెచ్చరిస్తున్నాయి. అరచేతిలోనే బ్యాంకింగ్ లావాదేవీలన్నీ క్షణాల్లో నిర్వహించుకునే వీలు యాప్‌ల ద్వారా వీలవుతుంది. ఇప్పుడు ప్రతి బ్యాంకూ తమ ఖాతాదారుల ప్రయోజనం కోసం వీటిని అందుబాటులోకి తీసుకొచ్చాయి. అవగాహనతో వీటిని వాడితే ఎలాంటి ఇబ్బందీ ఉండదు. కానీ, మోసగాళ్లు ఈ బ్యాంకింగ్ యాప్‌లను పోలినట్లుగానే మరో నకిలీ యాప్‌లను సృష్టిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా బ్యాంకింగ్ యాప్‌ల నుంచి సమాచారాన్ని తస్కరించేందుకు సోవా మొబైల్ బ్యాంకింగ్ మాల్‌వేర్ ద్వారా ప్రయత్నిస్తున్నారు. మొబైల్ ఫోన్లకు మెసేజ్ పంపిస్తున్నారు. అందులో ఉన్న పొరపాటున క్లిక్ చేస్తే చాలు. ఈ ఆండ్రాయిడ్ ట్రోజన్ ఫోన్‌లోకి డౌన్‌లోడ్ అయిపోతుంది. ఇక ఫోన్ మీ చేతిలోనే ఉన్నా దానిలో సమాచారం అంతా వారి గుప్పిట్లోకి వెళ్లిపోతుంది. క్షణాల్లో ఖాతా ఖాళీ అవుతుంది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సోవా వైరస్ విషయంలో బ్యాంకులకు సమాచారం ఇచ్చింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలనూ సూచించింది. దీంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌లతో పాటు పలు బ్యాంకులు ఈ విషయంపై ఖాతాదారులను అప్రమత్తం చేస్తూ మెసేజ్‌లు పంపిస్తున్నాయి. సోవా మాల్‌వేర్ ఫోన్లలో చేరి, అందులో ఉన్న వ్యక్తిగత సమాచారంతోపాటు, నెట్- బ్యాంకింగ్ యాప్‌లను వాడినపుడు పాస్‌వర్డ్‌లను దొంగిలిస్తుంది. ఒక్కసారి ఇది ఫోన్‌లో చేరితే..దీన్ని తొలగించడం దాదాపు అసాధ్యం నిపుణులంటున్నారు. ఈ వైరస్ ఎక్కువగా మెసేజ్‌ల రూపంలోనే వస్తోంది. ఒక్కసారి ఫోన్‌లో చేరాక.. అందులో ఉన్న యాప్‌ల గురించి కమాండ్ అండ్ కంట్రోల్ సర్వర్‌కు సమాచారాన్ని చేరవేస్తుంది. ఆ తర్వాత అందులో ఉన్న బ్యాంకింగ్ యాప్‌లను లక్ష్యంగా చేసుకొని, మాల్‌వేర్‌ను పంపించి ఖాతా ఖాళీ చేస్తున్నారు. సోవా వైరస్ విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలంటూ బ్యాంకులు సూచిస్తున్నాయి. ఆఫీషియల్ యాప్ స్టోర్ల నుంచి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. యాప్ ఉపయోగించుకునేందుకు అవసరమైన మేరకు మాత్రమే సమాచారాన్ని అందించాలంటున్నారు. యాప్‌లు ఇస్తున్న అప్‌డేట్లను ఎప్పటికప్పుడు ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఎస్ఎంఎస్‌ల ద్వారా వచ్చే వెబ్‌సైట్ లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని వార్నింగ్ ఇస్తున్నారు బ్యాంకులకు సంబంధించిన టెక్నికల్ నిపుణులు.

విద్యాబోధనలో విప్లవాత్మక మార్పులు

- పిల్లలలో నైపుణ్యాలను వెలికి తీసేందుకే అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు
- యాప్‌ల ద్వారా శిక్షణ - ప్రజాశక్తితో డిఇఒ అనురాధ



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

"విద్యా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తోంది. పలు రకాల విద్యా బోధనలతో విద్యార్థుల్లో నైపుణ్యతను, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు సరళమైన పద్ధతిలో విద్యా బోధన అందించడం కోసం పలు యాప్‌ల ద్వారా శిక్షణను కూడా ఇవ్వడం జరుగుతుంది. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే పద్ధతుల్లో బోధనలను చేపడతారు" అని జిల్లా విద్యాశాఖ అధికారిణి అనురాధ తెలిపారు. ఆమె ప్రజాశక్తి ముఖాముఖితో పలు విషయాలను, ప్రస్తుత పరిస్థితుల్లో విద్యా రంగంలో వస్తున్న మార్పులను వెల్లడించారు...

జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిఇఒ : జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. అందులో భాగంగా ఉపాధ్యాయులకు బేసిక్ ఫౌండేషన్ బాగుండాలనే ఉద్దేశంతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. మెరుగైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నాం.

విద్య బోధనలో ఎలాంటి మార్పులు తెస్తున్నారు?

డిఇఒ : విప్లవాత్మక మార్పులను ప్రభుత్వం చేపడుతోంది. అందులో భాగంగా విద్యార్థులకు సరళమైన సులభతరమైన బోధన అందించేందుకు పలు రకాల యాప్లను ప్రభుత్వం అమలు చేస్తోంది. అందులో టీచింగ్ అట్ రైట్ లెవెల్ విద్యా బోధన (టారల్), సపోర్టింగ్ ఆంధ్ర లర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ (సాల్ట్), గూగుల్ రోడ్ అలాంగ్ యాప్ ద్వారా బోధన వంటి మార్పులు తేవడం జరుగుతుంది. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి తద్వారా పిల్లలకు బోధన చేయడం జరుగుతుంది.

విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్‌లో వెనకబడి ఉంటున్నారు. నైపుణ్యాన్ని పెంచేందుకు మీ కృషి ఏమిటి?

డిఇఒ : విద్యార్థులలో ఇంగ్లీష్ ఇంప్రూవ్ కోసం రోజుకు ఒక వర్డ్ నేర్పుతున్నాం.

పిల్లల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిఇఒ : పిల్లలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వారిలోని నైపుణ్యాలను ప్రదర్శించడం కోసం అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను తరగతి గదులలో ఏర్పాటు చేశాం. తద్వారా చిన్న పిల్లలను సైంటిస్టులుగా తీర్చిదిద్దడానికి ఈ ల్యాబ్‌లు ఉపయోగపడతాయి.

దీక్ష యాప్ గురించి వివరించగలరు?

డిఇఒ : దీక్ష యాప్ ద్వారా లేటెస్ట్ వర్షన్స్ డౌన్లోడ్ చేసుకుని అత్యాధునాతన పద్ధతుల్లో విద్యా బోధన బోధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

విద్యార్థులందరికీ జగనన్న కిట్లు ఇచ్చారా?

డిఇఒ : జిల్లాలో విద్యార్థులందరికీ 100 శాతం జగనన్న కిట్లు అందించాం. మిస్ మ్యాచ్ ఉన్న బూట్లు అవసరం ఉన్నట్లు ప్రభుత్వానికి నివేదించాం. వచ్చిన వెంటనే వాటిని పిల్లలకు అందజేస్తాం.

టీచింగ్ అట్ రైట్ లెవెల్ ఉద్దేశం ఏమిటి?

డిఇఒ : మూడు నాలుగు ఐదు తరగతులకు బోధించే ఉపాధ్యాయులకు టీచింగ్ అట్ రైట్ లెవెల్ (టరల్) శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థికి సరళమైన పద్ధతిలో బోధన చేపట్టడం, ప్రాక్టికల్‌గా, ఈజీగా అర్థమయ్యే పద్ధతిలో బోధన ఉపాధ్యాయులు ఇస్తారు.

రెండో విడత నాడు నేడు పనులు ఎలా జరుగుతున్నాయి?

డిఇఒ : సెకండ్ ఫేస్ కింద నాడు నేడు పనులు విజయవంతంగా జరుగుతున్నాయి. ఫేస్ 2లో మొత్తం 979 పనులు మంజూరు అయ్యాయి. అందులో 20 కళాశాలల్లో, 99 అంగన్వాడీ కేంద్రాలు పూర్తి కాగా మిగిలిన చోట్ల అభివృద్ధి పనులు.

నాడు నేడులో ఎలాంటి పనులు చేపడుతున్నారు?

డిఇఒ : నాడు నేడు కింద 9 రకాల పనులను పాఠశాలల్లో చేపడుతున్నాం. అందులో మూత్రశాలలు, తాగునీరు, గ్రీన్ బోర్డులు, ఫర్నిచర్, పెయింటింగ్, ఫ్యాన్లు, కాంపౌండ్ వాల్ వంటి పనులు చేపడుతున్నాం.

జిల్లాలో ఎన్ని అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపడుతున్నారు?

డిఇఒ : నాడు నేడు కింద జిల్లాలో దాదాపు 322 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటికి రూ.141.23 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.

కాంపౌండ్ వాల్స్ ఎన్ని స్కూళ్లకు నిర్మిస్తున్నారు?

డిఇఒ : జిల్లాలో 386 పాఠశాలలకు కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు 52.85 కోట్లు కేటాయించింది.

పదిలో ఉత్తీర్ణత పెంచడానికి ఎలాంటి కృషి చేస్తున్నారు?

డిఇఒ : జిల్లాలో 10లో ఉత్తీర్ణత పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఉపాధ్యాయులు ఒక గంట ముందుగానే పాఠశాలలకు వెళ్లి ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చాం. అలాగే క్యాటగిరి వారిగా తీసుకొని డల్లుగా ఉన్న విద్యార్థులను మెరుగైన మార్కులు వచ్చేలాగా వారిలో ప్రత్యేక బోధన



ఉపాధి నిర్వీర్యానికి కేంద్రం కుట్ర : వ్యకాసం



ప్రజాశక్తి - బేతంచెర్ల

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సమావేశంలో ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చే విధంగా నిధులను తగ్గించడం దారుణమని, పథకం నిర్వీర్యానికి కుట్ర పన్నుతోందని, వ్యవసాయ కార్మికులందరూ కలిసి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం బేతంచర్లలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో 3వ మండల మహాసభ నాయకులు అర్జున్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీసు ముందు వ్యకాసం జెండాను సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ టి.షడ్రక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాసభ ఉద్దేశించి ఆర్.ఈశ్వరయ్య మాట్లాడారు. కూలీలతో రెండు పూటలా పనులు చేయించడం, నగర పంచాయతీల్లో మున్సిపాలిటీలలో ఉపాధి పనులు ఎత్తివేయడం, సమ్మర్ అలవెన్స్ ఇవ్వకపోవడం చూస్తుంటే ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా బిజెపి కుట్రలు పన్నుతోందని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. అనంతరం వ్యకాసం మండల కమిటీని ఎనిమిది మందితో, పట్టణ కమిటీని పది మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యకాసం మండల ప్రధాన కార్యదర్శి ఎన్ హైమావతి, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు. వ్యవసాయ కార్మికులు లక్ష్మీదేవి, మహబూబ్ బి, రజియా, జయమ్మ, సుజాత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి : చైర్మన్



ఇఒతో మాట్లాడుతున్న చైర్మన్

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీకమాసం సందర్భంగా భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి తెలిపారు. క్యూలైన్లో చేస్తున్న ఏర్పాట్లను ఆదివారం శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి లవన్నలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యూ లైన్లలో భక్తులకు మంచినీరు, అల్పాహారం, ఉదయం సమయంలో వేడిపాలు అందిస్తున్నట్లు చెప్పారు. భక్తులకు ముఖ్యంగా వసతి, సౌకర్యవంతమైన దర్శనం ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం లడ్డు ప్రసాదాల తయారీని పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డు ప్రసాదాలు అవసరమైనన్ని సిద్ధంగా ఉంచాలని సూచించారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రామకృష్ణ, పారిశుధ్య విభాగాపు సహాయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారెడ్డి, భద్రతాధికారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ సెంటినరీ హాలులో నేడు స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి నేడు ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి

హక్కులపై అవగాహన పెంచుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి - ఆత్మకూర్

చెంచు గిరిజనులు వారికి ఉన్న హక్కులపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బైర్లూటి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో అన్ని ప్రభుత్వ విభాగాల వారితో మండల న్యాయ సేవ సంఘం ఆధ్వర్యంలో 'గిరిజన హక్కుల రక్షణ - అమలు' కార్యక్రమంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వ శాఖలు సహకరించాలని సూచించారు. అనంతరం వికలాంగులైన గిరిజనులకు చేతి కర్రలు, వీల్ చైర్స్, స్టాండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గిరిజనుల నుంచి సమస్యలపై వినతి పత్రాలను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసులు, ఆత్మకూర్ సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జి రఘునాథ్, ఆత్మకూర్ ఆర్డీవో దాసు, గిరిజన వెల్ఫేర్ ఆఫీసర్ హుస్సేనయ్య, కర్నూల్ డిఎం అండ్ హెచ్ ఓ, ఐటీడీఏ ఏపీవో మురళీధర్, సీఏ సుబ్రహ్మణ్యం, ఆత్మకూర్ డిప్యూటీ తాసిల్దార్ సాయి విశ్వతేజ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గిరిరాజు, గ్రామ సర్పంచ్ గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం వైద్యశాలకు ఔషధాలు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం సందర్భంగా శ్రీశైల దేవస్థానం వైద్యశాలకు ఆదివారం అనంతపూర్‌కు చెందిన గాయత్రి మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు పల్లి శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు పల్లి లీలావతమ్మ జ్ఞాపకార్థంగా ఔషధాలను విరాళంగా అందజేశారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన పాక శ్రీనివాస్ యాదవ్, కుటుంబ సభ్యులు కలిసి అవసరమైన ఆయా ఔషధాలను విరాళంగా అందజేశారు. దాతలు ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ఆ తర్వాత దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లవన్న చేతుల మీదుగా ఔషధములను అందజేశారు.

ఔషధాలు అందజేస్తున్న దాతలు



11 నుండి ఐఎంఏ రాష్ట్ర సదస్సు

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ 7వ రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 11, 12, 13వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ తెలిపారు. ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో రాష్ట్ర సదస్సు నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సు సందర్భంగా 11వ తేదీ వైద్యులకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు, 12, 13వ తేదీలలో సౌజన్య ఫంక్షన్ హాల్‌లో వైద్య వైజ్ఞానిక సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సుకు ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సహజానంద ప్రసాద్ సింగ్, జాతీయ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ శరద్ అగర్వాల్, జాతీయ పూర్వాధ్యక్షులు డాక్టర్ జయలాల్, డాక్టర్ రవి వాన్ ఖేడ్కర్, డాక్టర్ సమరం, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మీనా వాన్ కేడ్ కర్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిలు అతిథులుగా పాల్గొంటారని తెలియజేశారు. సదస్సు వైజ్ఞానిక కమిటీ చైర్మన్ డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ 27 మంది వివిధ రంగాల వైద్య నిష్ణాతులు వైద్య వైజ్ఞానిక సదస్సులో ప్రసంగిస్తారని, ఆధునిక మార్పులపై వైద్యులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. కార్యదర్శి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సదస్సు ప్రారంభోత్సవానికి ఎపి రాష్ట్ర డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ శ్యాంప్రసాద్ హాజరవుతున్నారని తెలిపారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి ఐఎంఏ 100 శాఖల తరపున వెయ్యి మంది పైగా వైద్యులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని, అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ జఫ్రుల్లా మాట్లాడుతూ నంద్యాలలో 30 సంవత్సరాలకు పైగా వైద్య సేవలు అందించిన డాక్టర్ గుర్రాల రవికష్ణ ఈనెల 12వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరిగే సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ సహజానందప్రసాద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయిస్తారని తెలిపారు. నిర్వాహక కమిటీ కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నర్మదా, డాక్టర్ వసుధ, మిషన్ పింక్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ లలిత మాట్లాడారు.



ఐఎంఏ రాష్ట్ర స్థాయి సదస్సు వివరాల బ్రోచర్ విడుదల చేస్తున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కమిటీ నాయకులు

నేడు పట్టుబడిన వాహనాలకు వేలం పాట

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం, నాటుసారా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు (సోమవారం) ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద వేలం నిర్వహిస్తున్నట్లు డిఎస్పి వెంకటరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైకులు 61, ఆటోలు 3, కార్లు 3 మొత్తం 67 వాహనాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నామని, వాహనం దక్కించుకున్న వ్యక్తులు పాడిన వేలం పాట సొమ్ముతోపాటు జీఎస్టీ కూడా చెల్లించాల్సి ఉంటుందని సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని

పోతుల నాగరాజును గెలిపించండి


- బిసి, ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య

ప్రజాశక్తి - బనగానపల్లె

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ బలపరుస్తున్న డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందవరం గ్రామంలో యాదవ యూత్, బిసి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ పోతుల నాగరాజుకు మద్దతుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయవాది, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే డాక్టర్ పోతుల నాగరాజును ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, స్కీం వర్కర్లకు మద్దతుగా శాసనమండలిలో పోరాటం చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీల మద్దతుతో డాక్టర్ పోతుల నాగరాజు పోటీ చేస్తున్నారని, ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో హరికృష్ణ, వడ్డే వెంకటరమణ, నాగేంద్ర, పిబి గణేష్, ప్రసాద్, శేషయ్య, శేఖర్, వెంకటేష్, డి.ప్రసాద్, కంబగిరి, బాదుల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

శిరివెళ్ల : శిరివెళ్లలో ఆదివారం జరిగిన నాయక్ ఫరూక్ భాష, కమార్టే, నూర్ ఏ ఆయిన్, షేక్ కట్ట మహమ్మద్ సులేమాన్‌ల వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాధ్ ముజఫర్ హుస్సేన్, ఎంపిపి నాయక్ మహమ్మద్ వసీం, మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్‌లు ప్రత్యేక ఆహ్వానం పలికారు. అనంతరం ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

ఎపి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మహానంది

కృష్ణా జిల్లా గుడివాడ పట్టణంలో ఈ నెల 10, 11న జరిగే ఏపి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 7వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఏపి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు, రైతు సంఘం జిల్లా నాయకులు కోరారు. ఆదివారం మండలంలోని గాజులపల్లె గ్రామంలో రామకృష్ణ స్కూల్ ఆవరణంలో ఎపి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల విస్తృతస్థాయి సమావేశం లాల్‌బాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న బాల వెంకట్, నాయకులు కె.తిమ్మయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ బోర్డులోని 2000 కోట్ల రూపాయల నిధులు నవరత్నాల పేరుతో లాగేసుకుని భవన నిర్మాణ కార్మికులకు మొండి చేయి చూపారని అన్నారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల మంది పైగా వివిధ రకాల పెండింగ్ క్లైములు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులను వెంటనే తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణంలో ఈ నెల 10న జరిగే ర్యాలీ బహిరంగ సభలో వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల కమిటీ కార్యదర్శిగా లాల్ బాషా, అధ్యక్షులుగా బీన్ భాష, ఉపాధ్యక్షులుగా మౌలాలి, సహాయ కార్యదర్శిగా అల్తాఫ్ మహమ్మద్, షఫీ అల్లా బకాస్, ప్లంబర్ యూనియన్ నాయకులుగా మద్దిలేటి, రగ్గీర్ హుస్సేన్ భాష, సమీర్‌తో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న నాయకులు



అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సున్నిపెంట కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ముందుగా స్థానిక ఏపీ జెన్కో అతిథి గృహం నుండి భారీ ఊరేగింపుగా బయలుదేరి బస్టాండులో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అక్కడినుండి బయలుదేరి సులేమాన్ సెంటర్ మీదుగా బంధ్ల బజారు నుండి దళిత కాలనీలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ ఫలాల గురించి వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాజేంద్ర సింగ్, ఎంపిడిఒ ఆత్మకూరు మోహన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బాలునాయక్, వైసిపి నాయకులు వట్టి వెంకటరెడ్డి, భరత్ రెడ్డి, ఎంఏ రజాక్, దారిమేరు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యాలవాడ :** మండలంలోని మాయలూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, వైసిపి మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, నంద్యాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దేశం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే గంగుల

కొప్పుల ప్రసాద్‌కు అక్షర కౌముది పురస్కారం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలకు చెందిన రచయిత కొప్పుల ప్రసాద్‌కు హైదరాబాదులోని రవీంద్రభారతి మినిహాల్ నందు ఆదివారం అక్షర కౌముది సేవా సంస్థ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అక్షర కౌముది పురస్కారం అందజేసి సత్కరించారు. అక్షర కౌమితి సంస్థ వారు నిర్వహించే పౌర్ణమి కవితల పోటీల్లో విజేతగా నిలిచినందుకు ఈ పురస్కారం అందజేశారు. మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి చేతుల మీదుగా కొప్పుల ప్రసాద్ జ్ఞాపిక, శాలువా, ప్రశంస పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో అక్షర కౌమిది అధ్యక్షులు తులసి వెంకటరమణాచార్యులు కార్యదర్శి మూర్తి శ్రీదేవి గ పాల్గొన్నారు. కొప్పుల ప్రసాద్‌కు నంద్యాలకు చెందిన సాహితీ అభిమానులు, సాహితీ మిత్రులు, పుర ప్రముఖులు, నలంద కళాశాలలు యాజమాన్యం, లెక్చరర్స్, బాలాజీ విద్యా మందిర్ కరస్పాండెంట్, మల్లేశ్వర రెడ్డి స్కూల్ కరస్పాండెంట్, కవులు అన్నెం శ్రీనివాసరెడ్డి, నరేంద్ర, భాష అభినందనలు తెలిపారు.

ధాన్యం ఆరబెట్టేందుకు స్థలాలు కరువు

- కెసి కెనాల్ కట్ట, రహదారులపై ఆరబోసుకుంటున్న రైతులు



ప్రజాశక్తి - పగిడ్యాల

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను నూర్పిడి చేసిన తరువాత ధాన్యం ఆరబోసుకునేందుకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పగిడ్యాల మండలంలో రైతులు స్థలాలు లేక కెసి కెనాల్ గట్టుపైన, రహదారులపై ధాన్యం ఆరబోసుకుంటున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పగిడ్యాల మండలంలోని చాలా గ్రామాలు నీట మునిగాయి. మండలంలోని పగిడ్యాల, బీరవోలు, సంకిరేణిపల్లే, ఆంజనేయనగర్, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, ఎం.ఘణపురం, ఎన్.ఘణపురం, నెహ్రూనగర్, పికె ప్రాగటూరు గ్రామలను పునర్ నిర్మాణం చేపట్టారు. గ్రామాల పున:నిర్మాణంలో మైదాన స్థలాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. చేతికొచ్చిన మొక్కజొన్న పంటను ఆరబోసుకునేందుకు స్థలాలు లేక కెసి కెనాల్ గట్టుపైన, రహదారులపైన ఆరబోసుకుంటున్నారు. రైతులు పంటలు సాగు చేసినప్పటి నుంచి ఎండనక, వాననక రాత్రి పగళ్లు ఎన్నో కష్టాలు పడి పండించి తీరా చేతికొచ్చేసరికి పంటలు ఆరబోసుకునేందుకు స్థలాలు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పగిడ్యాల, ఆంజనేయనగర్, బీరవోలు గ్రామాల రైతులు గతంలో పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో పంటలను ఆరబోసుకునేవారు. ఈ సంతత్సరం రైతులు పంటలు ఆరబోసుకోకుండా పాఠశాల సిబ్బంది అడ్డంగా బండలు పాతారు. దీంతో రైతులు ఎక్కడ మొక్కజొన్న ధాన్యం ఆరబోసుకునేందుకు అవకాశం లేక కెసి కెనాల్ గట్టుపై, రహదారులపై రబోస్తున్నారు. పాఠశాల మైదానంలో ధాన్యం ఆరబోసుకుంటుంటే మైదానం అంతా గుంతలుగా మారుతుందని, అందువల్లే బండలు అడ్డంగా పాతామని పాఠశాల సిబ్బంది చెబుతున్నారు. పంటలు ఆరబోసుకునేందుకు అధికారులు మైదాన స్థలాలను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

పేదలకు భూ పంపిణీ చేయాలి : వ్యకాసం

మహానంది : తెలుగు గంగ ప్రధాన కాలువ వెంట సాగుకు అనుకూలమైన ప్రభుత్వ బంజరు, పోరంబోకు, అటవీ భూములు వేల ఎకరాలు ఉన్నాయని, వాటిని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి. సద్దాం హుస్సేన్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మహానంది మండల 2వ మహాసభ ఆదివారం గాజులపల్లి గ్రామంలో నాయకుడు కోటకొండ భాష అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానంది మండలంలోని ప్రభుత్వ భూములను ధనవంతులు, భూస్వాములే అనుభవిస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పేదల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అందుకు మండలంలోని పేదలందరూ సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. అనంతరం గడిచిన కార్యక్రమాలపై చర్చించారు. భవిష్యత్ పోరాట కార్యక్రమాల ప్రణాళిక రూపొందించారు. వ్యకాసం మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా నాగులు, కార్యదర్శిగా భాషతోపాటు 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి మద్దిలేటి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ, నాగులు, పి.వెంకట నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు సద్దాం హుస్సేన్

కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలో కవయిత్రి మొల్ల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని నేలమఠంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచి మార్కులు సాధించిన కుమ్మరి, శాలి వాహన విద్యార్థులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తంలు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ యాగంటిలో కుమ్మరి శాలివాహన అన్న సత్రానికి స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చామని, ఆ హామీని త్వరలో నెరవేరుస్తామని తెలిపారు. బనగానపల్లె పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం జరుగుతుందని, అందులో కవయిత్రి మొల్లమాంబా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. శాలి వాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను, శాలి వాహన కార్పొరేషన్ చైర్మన్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమేష్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరి సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి శివరామ మద్దిలేటి, గౌరవ అధ్యక్షుడు బాబయ్య, అవుకు మండల అధ్యక్షుడు రఘురాం, కొలిమిగుండ్ల మండలాధ్యక్షుడు నాగభూషణం, సంజామల మండలాధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, పాతపాడు మహేష్, కనకాద్రిపల్లె దస్తగిరి, సంజామల చిన్నయ్య, నాగరాజు, గోవిందిన్నే సుబ్బయ్య, కలుగొట్ల వెంకట సుబ్బయ్య, నాగేంద్ర, సాయి, శాలివాహన సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



బహుమతులను ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

డాక్టర్ సురేష్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

- న్యాయవాది శంకరయ్య

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ హెూమియో వైద్య నిపుణులు డాక్టర్ ఎంఆర్ సురేష్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ న్యాయవాది శంకరయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని భగత్ సింగ్ గ్రంథాలయంలో శంకరయ్య అధ్యక్షతన సురేష్ రెడ్డి జీవిత గాథపై రచయిత షేక్ ముర్తుజా రచించిన 'ఒక్కడు' పుస్తకావిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. పుస్తక రచయిత షేక్ ముర్తుజా, సమీక్షకులు షేక్ దస్తగిరితో పాటు సురేష్ రెడ్డి కుమారుడు రితీష్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు మాదాల శ్రీనివాసులు, కవులు, ఉపాధ్యాయులు డా. రమణమూర్తి, అన్నెం శ్రీనివాస రెడ్డి, శేషఫణి, రఫీ, మాబు బాషా తదితరులు 'ఒక్కడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది శంకరయ్య మాట్లాడుతూ డాక్టర్ సురేష్ రెడ్డి స్వగ్రామం కానాల అభివృద్ధి కోసం శ్రమించి ధన్యుడయ్యారని చెప్పారు. రచయిత ముర్తుజాను ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, రామకృష్ణారెడ్డి, సయ్యద్ తదితరులు సత్కరించారు. కార్యక్రమంలో స్థానికులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మహిళలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని సంగమేశ్వర ఆలయం, కొలను భారతీ ఆలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక మాసంతోపాటు ఆదివారం కావడంతో పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా భక్తులు తరలివచ్చి విశేష పూజల్లో పాల్గొన్నారు. సప్త నదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి ఎగువ ఉన్న ఆలయంలో పూజలు చేశారు. అలాగే కొలను భారతీ క్షేత్రంలో, సరస్వతి ఆలయంలో, ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్త శివాలయాల్లో పూజలు నిర్వహించారు.

నేడు తానా ప్రెసిడెంట్ శృంగవరపు నిరంజన్ రాక

శిరివెళ్ల : తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్ నేడు స్వగ్రామమైన శిరివెళ్ల మండలంలోని రాజనగరం గ్రామానికి విచ్చేస్తున్నట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ బిజినెస్ మేన్ పుల్లయ్య చౌదరి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం నుండి సుమారు 20 రోజులపాటు ఇండియాలో పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. తానా అధ్యక్షులు తన మాతృమూర్తి మూడవ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వైసిపి పాలన కూల్చివేతలు.. కక్ష సాధింపులే

- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

చాగలమర్రి : రాష్ట్రంలో వైసిపి పాలన అంతా కూల్చివేతలు, కక్ష సాధింపు, అక్రమ కేసులు పెట్టడం లాంటి చర్యలే ధేయంగా సాగుతుందని మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ అన్నారు. ఆదివారం చాగలమర్రిలోని దస్తగిరి స్వామి గ్యార్మి పండుగను పురస్కరించుకొని కట్టమీద స్వామి దర్గాలో ఆమె ప్రత్యేక ఫాతిహాలు చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నాయకులు టిడిపి నాయకులు, కార్యకర్తలపై చేస్తున్న వేధింపులు, దాడులను గుర్తుపెట్టుకుని వడ్డీతో సహా తిరిగి ఇస్తామన్నారు. అధికారులు వైసీపీ నాయకులకు తొత్తులుగా మారి టిడిపి నాయకులను వేధించడం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. గ్రామాలలో తాము ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. గడపగడపకు వెళ్లే వైసిపి నాయకులను ప్రజలు సమస్యలపై నిలదీస్తున్నారని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు టిడిపికి పట్టం కట్టనున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష, నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి షరీఫ్ ఎన్ ఎండిరఫేద్దీన్, ఆలంసా గారి మౌలాలి, హనీఫ్, మబూలాల్, ముల్లా అజీమ్, ఓబులేసు, బషీర్, అమీర్, జోసెఫ్, కొలిమి అష్రఫ్, కొలిమి సోను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీమంత్రి భూమా అఖిలప్రియ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి

టిడిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

కొలిమిగుండ్ల : నాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, సంక్షేమ పథకాలను, అభివృద్ధిని సమానంగా మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పాలించారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బెలుం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు రఘురామిరెడ్డి, హుస్సేనయ్యలు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో నాపరాయిపై పరిశ్రమపై ఎంతోమంది ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, వైసిపి అధికారంలోకి వచ్చాక రాయల్టీ ఎత్తేస్తామని చెప్పి మూడున్నర సంవత్సరం అవుతున్నా ఎత్తేయలేదన్నారు. మైనింగ్ లీజులపై ధరలు పెంచారన్నారు. గ్రామాలలో టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు ఐవి.పక్కిరా రెడ్డి, విఆర్. లక్ష్మిరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, అత్తర్ జావీద్ హుస్సేన్, కాత్రేడ్డి మల్లికార్జునరెడ్డి, నాయకులు కోటపాడు శివారెడ్డి, ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, అంబటి ప్రకాశ్ రెడ్డి, అందే రాము, టైలర్ రాము, కలవటాల కృష్ణ, రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయి, పెట్టికోట హుస్సేన్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, బెలుం రఘురామిరెడ్డి, హుస్సేనయ్య, బందర్లపల్లె కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక

ఆత్మకూరు : ఎస్ఎఫ్ఐ ఆత్మకూర్ మండల 2వ మహాసభలో 22 మందితో మండల నూతన కమిటీ ఎన్నుకున్నారని ఆ సంఘం జిల్లా కార్యదర్శి నిరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు కిషోర్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యారంగ సమస్యలు గుర్తించి, విద్యార్థులను కలుపుకొని పోరాటాలు నిర్వహించి పరిష్కరించడంలో ఎస్ఎఫ్ఐ ముందుంటుందని తెలిపారు. మహిళ జూనియర్, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శిగా దినేష్ కుమార్, అధ్యక్షుడిగా ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మాసుం, దిలీప్, ప్రతాప్, సహాయ కార్యదర్శులుగా సాయి, రాజేష్, సుబ్బన్న, కమిటీ సభ్యులుగా వెంకీ, లింగేష్, గంగాధర్, అనిత, అరుణ, మేఘమాల, దీపిక, ద్రాక్షావల్లి, జాకీర్, రాము, వరుణ్, శ్యామ్, సుధాకర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం : ఎపిడబ్ల్యూజెఎఫ్

ఆళ్లగడ్డ : జర్నలిస్టుల సమస్యలు హక్కులు, రాయితీలపై నిరంతరం పోరాటాలు నిర్వహించేది ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాత్రమేనని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మౌలాలి, జిల్లా ఉపాధ్యక్షులు జి.మద్దయ్య యాదవ్‌లు పేర్కొన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ, దొర్నిపాడు మండలాలలో ఎపిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, విలేకరులు పాల్గొన్నారు.

ఘనంగా శిల్పా కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



వెలుగోడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు పట్టణంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు శిల్పా కార్తీక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వైసిపి మండలాధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అలాగే క్రాంతి వికలాంగుల పాఠశాల విద్యార్థులకు ఫలహారాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తిరుపం రెడ్డి, ఎంపిపి రమేష్, సర్పంచి వేల్పుల జైపాల్, జడ్పి కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపిపి నసీరుద్దీన్, షంషీర్ అలీ పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఆత్మకూర్ : శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు శిల్పా కార్తీక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలమ్మ, జడ్పిటిసి శంకర్ రెడ్డి, నాయకులు పువ్వాడి భాస్కర్‌లు ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. పట్టణ కౌన్సిలర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.



ఇతర కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చవద్దు

- బంజార ధర్మసేన ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

ఎస్‌టి జాబితాలో ఇతర కులాలను చేర్చవద్దని బంజారధర్మసేన ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల పట్టణంలో భారీ ప్రదర్శన చేశారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పద్మావతినగర్ వరకు ప్రదర్శన కొనసాగింది. వందలాది మంది గిరిజనులతో అన్ని గిరిజన సంఘాలు ఏకమై ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బంజారా ధర్మసేన రాష్ట్ర అధ్యక్షులు రాజారాం రత్నావత్ తెలిపారు. అన్యాయంపై ఏక కంఠంతో ఒకే నినాదంతో ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఇతర కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఉద్దేశంతో జీవో నెంబర్ 52ను తెచ్చిందని, ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటుచేసి గిరిజనులకు అన్యాయం చేసే విధానం సరికాదన్నారు. గత టిడిపి ప్రభుత్వం ఇలాగే బోయ వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలనే విధానం తెరపైకి తెచ్చిందో ఆ ప్రభుత్వానికి పట్టిన గతి అందరికీ తెలిసిందేనన్నారు. పాలక పార్టీలు గిరిజనులకు అండగా ఉంటామని గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారన్నారు. ప్రభుత్వాలు ఈరోజు ఇంకా అడవుల్లోనే జీవిస్తూ నాగరికతకు దూరంగా ఉంటున్నారన్నారు. ఏకసభ్య కమిషన్‌పెట్టి గిరిజనుల గొంతు కోయాలనే ఉద్దేశంతో పాలకులు ఆలోచిస్తున్నారన్నారు. జిఒ నెంబర్ 52ను, ఏకసభ్య కమిషన్‌ను రద్దుచేయాలని, ఇతర కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చే విధానాన్ని విరమించుకోవాలన్నారు. లేనిచో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గిరిజన తెగలను ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



బంజార ధర్మసేన ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

ఖోఖో క్రీడా క్యాంప్‌ను సందర్శించిన ఆర్‌డిఒ

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీనియర్ ఖోఖో క్రీడా క్యాంప్‌ను ఆదివారం ఆత్మకూరు ఆర్డీవో దాసు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. ఖోఖో క్రీడలో బాగా ఆడి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఇక్కడ జరిగే ఖో ఖో క్యాంపులో పాల్గొని మంచి మెలుకువలు నేర్చుకొని రాష్ట్రం, దేశం గర్వపడే విధంగా క్రీడాకారులుగా తయారు కావాలరన్నారు. క్రీడాకారులు ఈ నెల 11, 12, 13 తేదీల్లో ప్రకాశం జిల్లా ఈదరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జాతీయ జట్టుకు ఎంపిక కావాలని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సుదర్శన్ రావు, కోచ్ నరసింహ, మల్లి కార్జున నాయక్, పాఠశాల సహాయకులు రాములు నాయక్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు ఆటలు అవసరం లేదా..?

- గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం

ఆత్మకూర్ : 'బైర్లూటి గిరిజన విద్యార్థులకు ఆటలు అవసరం లేదా..? గ్రామీణ క్రీడాకారులను పట్టించుకోరా..' అని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని బైర్లూటి చెంచుగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల గ్రౌండ్‌ను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మైదానం అంతా పిచ్చి మొక్కలు పెరిగి, విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి అవకాశం లేకుండా ఉందన్నారు. ఆ పాఠశాలల ప్రధానోపాధ్యయులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పర్యవేక్షణ అధికారులు స్పందించి మైదానంలో పిచ్చి మొక్కలను తొలగించి విద్యార్థులు ఆటలు ఆడుకునేలా చూడాలని, గ్రామీణ గిరిజన క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చిన సిఎం జగనన్న : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రతిపక్ష నేతగా చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలను నేడు నెరవేర్చారని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా పేర్కొన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, నాయకులు సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను 90 శాతం పూర్తి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ పామ్ షావలి, మాజీ చైర్మన్ కైప రాముడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సిద్ధం శివరాం, కౌన్సిలర్లు సాధిక్ భాష, మనోరంజని, నాయకులు లక్ష్మీనారాయణ, అనిల్ అమృతరాజ్, కిరణ్ కుమార్, జాకీర్ హుస్సేన్, మునయ్య, రహంతుల్లా, సోమశేఖర్ రెడ్డి, పార్థసారథి, నాగరాజు పాల్గొన్నారు. **మహానంది :** శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. గోపవరం సమీపంలో ఉన్న మానసిక వికలాంగుల కేంద్రంలో వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లల సమక్షంలో కేక్ కట్ చేశారు. మహానంది దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి, మండల నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, కెవిఆర్ మహేష్ రెడ్డి, కొండా మధుసూదన్ రెడ్డి, అవుకు జయ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు లాలూ ప్రసాద్, చెరుకు సురేష్, అబ్దుల్లా, జాకీర్ హుస్సేన్, ధర్మారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైసిపి నాయకులు చౌడయ్య ఎంపిటిసి రమాదేవి, కో ఆప్షన్ మెంబర్ ముర్తుజావలి, ఉర్దూ పాఠశాల చైర్మన్ షేక్షావలి, ఇస్కాల సర్పంచి మౌలాలి, బంగారు భాష, అంబయ్య, మాలిక్, భూమా రాములమ్మ, రమణారెడ్డి, స్వామి దాసు, తిరుపతయ్య పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి, దాల్‌మిల్ గఫూర్, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, కౌన్సిలర్ వరాలమ్మ, నజీర్, రంగేశ్వర్ రెడ్డి, శివనాగిరెడ్డి, సిరివెళ్ల మాజీ జెడ్పిటిసి నజీర్ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** స్థానిక వైసిపి కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి పేరం సత్యనారాయణరెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు గురువిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని సంకలాపురం గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల శివరామిరెడ్డి, నాయకులు తిమ్మాపురం సురేష్ రెడ్డి, కైపా ప్రతాప్ రెడ్డి, గంగినేని ప్రతాప్ యాదవ్, అప్పలాపురం తిరుపం రెడ్డి, సంకలాపురం శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



బనగానపల్లె : కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



నంద్యాలలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ



మహానందిలో వైఎసఆర్ చిత్రపటానికి నివాళ్లులర్పిస్తున్న నాయకులు



ఆళ్లగడ్డలో ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు



పాములపాడులో కేక్ కట్ చేస్తున్న నాయకులు



మీకోసం

ఉల్లిపాయ ముక్కలు కోసిన తరువాత చేతులు వాసన వస్తుంటే నిమ్మరసం రాసుకుంటే సరి.

జీవన సౌరభం

వేచి వుంటే అవకాశాలు వస్తాయి. కాని అవి దూసుకుపోయే వాళ్లు వదిలేసినవి.

అల్లరి బాల్యం



భవిష్యత్తుకు పునాది బాల్యం
అల్లరితనం బాల్యం
అందమైనది బాల్యం
చిలిపితనం బాల్యం

ఎంతో చక్కనైనది
ఆనందాన్ని అందించేది
సంతోషంగా గడిపేది
ముద్దు మాటలతో మాట్లాడేది బాల్యం


చిన్ని చిన్ని అడుగులతో నడిచేది
ఆటపాటలతో కూడింది
అమ్మ ప్రేమతో నిండింది
నాన్న వేళ్ళు పట్టుకుని నడిచింది బాల్యం

అమ్మ గోరుముద్దలతో మురిసింది బాల్యం
అమ్మ మాట వినకుండా తిరిగింది బాల్యం
మనకు ఇష్టమైనది బాల్యం
మరచిపోలేనిది బాల్యం
నవ్వులతో నిండింది బాల్యం
ఎంతో సంతోషమైంది బాల్యం..



- నిఖిల్ జాన్, 7 వ తరగతి,
అరవింద మోడల్ స్కూలు,
మంగళగిరి. గుంటూరుజిల్లా.

బొమ్మ గీయండి!



చిన్నారులూ , ఈ రోజు గొర్రెపిల్ల బొమ్మ గీయడం నేర్చుకుందాం. ఈ బొమ్మలో ఇచ్చిన అంకెలు ఆధారంగా బొమ్మ గీయండి.

నేను గీసిన బొమ్మ



-సయ్యద్ ముజఫర్,
4వ తరగతి,
శాంతినికేతన్ స్కూలు,,
అనంతసాగరం
నెల్లూరుజిల్లా

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కష్టజీవుల వెతల కతలు..!

చుట్టూ
విష వాయువులు కమ్మేస్తున్నా..
ఊపిరాడని పరిస్థితుల్లోనైనా.. పీకల్లోతూ
గుంటల్లో.. మురికినీళ్లల్లో.. భయంకర
పరిస్థితులెన్నింటినైనా తమ శ్రమతో ఎదిరిస్తారు
వారు. పొట్టకూటి కోసం, బిడ్డలకు రెండు పూటలా
తిండి పెట్టడం కోసం, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలు
అరచేతిలో పెట్టుకుని శ్రమచేస్తున్న వారెందరో..
అత్యంత కాలుష్య కారక నగరంగా
మారిపోయిన ఢిల్లీ వీధుల్లో కాయకష్టం
చేసుకునే శ్రమజీవులు వారిలో
ఒకరు.

గత శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ అత్యంత విషతుల్య గాలులతో నిండిపోయిందని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నివేదిక ఇచ్చింది. ఆ గాలుల్లో ఆరోగ్యవంత వ్యక్తులు కూడా ఊపిరి తీసుకోవడం కష్టమని వీధుల్లో ఎవరూ తిరగొద్దని హెచ్చరించింది. ఢిల్లీ వాసులకు ఇదేమీ కొత్తకాదు. ప్రతి ఏడాది శీతాకాలం రాగానే ప్రపంచంలో అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ చేరుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి నుంచే పనిచేయమని తమ అధికారులకు ఢిల్లీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ఈ వెసలుబాటు ఢిల్లీ ఉన్నత వర్గాలకు గొప్ప ఉపశమనం. మరి రోజువారీ పనులు చేసుకుంటూ జీవనోపాధి చేసుకునేవారి పరిస్థితి ఎలా ఉంది? వారి బాధలు ఎవరు పట్టించుకుంటారు?



'వయసు మీద పడిందని 2017లో డ్రైవరుగా పనిచేస్తున్న నన్ను కంపెనీ తొలగించింది. బతుకుదెరువు కోసం ఏదో ఒకటి చేయాలికదా! అప్పు చేసి ఓ ఆటో కొనుక్కున్నాను. ప్రతి ఏడాదీ కాలుష్య గాలులతో ఇదే పరిస్థితి ఉంటుంది. అయినా ఆటో నడపడం తప్పడం లేదు. బయటి గాలి ఎంత కాలుష్యంగా ఉంటుందంటే కళ్లు మంటలు పుట్టి నీళ్లు వస్తుంటాయి' అంటాడు గంగాప్రసాద్ మాలి (60). 'ఇక్కడ వాతావరణం చాలా విషతుల్యంగా ఉంటోంది. నేను స్కూలు పిల్లలను నా ఆటోలో దింపుతుంటాను. రోజురోజుకూ వాళ్ల నీరసంగా కనిపించేవారు. కొంతమంది వాంతులు చేసుకునేవారు. ఇప్పుడు స్కూళ్లు మూసేశారు. నేను మాత్రం కిరాయికి ఆటో నడుపుతున్నాను. ఇది తప్ప నాకు వేరే పనిలేదు' అంటున్నాడు బిహార్ నుంచి వచ్చిన మరో ఆటోడ్రైవరు గణేశ్.



'లాక్‌డౌన్ వల్ల పని పోయి చాలా ఇబ్బందులు పడ్డాం. మేము రోజూ దుమ్ములోనే పనిచేస్తాం. ఇప్పుడు ఈ కాలుష్యం వల్ల మా పనులు తాత్కాలికంగా మరోసారి ఆగిపోయాయి. పని చేస్తేనే మా పొట్ట నిండుతుంది. పని ఆపేయడం మాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. ఇప్పుడు ఏం చేయాలో తోచడం లేదు' అంటుంది భవన నిర్మాణరంగ కూలీ శిఖా మండల్ దిగులుగా ముఖంపెట్టి.



'నేను రోజుకి 12 నుంచి 14 గంటలు పనిచేయాలి. ఖాళీగా కూర్చొంటే కుటుంబం నడవదు. కాలుష్యంగా ఉందని ఇంట్లో కూర్చొని పని చేస్తే డబ్బులు వచ్చే ఉద్యోగం కాదిది. ఆర్డర్లు తీసుకుని సరఫరా చేయాలి. అలా చేస్తేనే మా కంపెనీ జీతం ఇస్తుంది. ఈ సమయంలో కంపెనీ ఎటువంటి వెసులుబాటు ఇవ్వలేదు. బయటికి వెళ్లకుండా ఉద్యోగం చేయలేం. తప్పదు' అంటున్నాడు డెలివరీ బాయ్ అమిత్ కుమార్ (39).



'వాతావరణం చాలా ఇబ్బందికరంగా ఉంది. కళ్లు మండుతున్నాయి. సాధారణంగా మేము పని చేసేటప్పుడు మెట్లు ఎక్కి దిగుతూ బరువులు మోస్తూ తిరగాలి. ఊపిరి ఆడడం లేదు. అయినా పనిచేయక తప్పదు' అంటున్నాడు పారిశుధ్య కార్మికుడు షాహ్ ఆలమ్.



'నేను వీధుల్లో తిరిగేటప్పుడు రోడ్డు కనిపించడం లేదు. దట్టమైన పొగ ఆవరించి ఉంటోంది. నా కళ్లు మండుతున్నాయి. నీళ్లు కారుతున్నాయి. ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంది. చాలా అలసటగా అనిపిస్తోంది. కాని ఇళ్లిళ్లతిరుగుతూ ఉంటేనే పిల్లలకు రెండు పూటలా తిండిపెట్టగలం' అంటున్నాడు తోపుడుబండి మీద కూరగాయలు అమ్ముకునే దినేష్ కుమార్.

వీరంతా రోజూ మన చుట్టూ ఉండేవారే. మనలో ఒకరే.. ప్రాంతాలు వేరైనా.. మనుషులు వేరైనా.. అవే కష్టాలు... అవే బాధలు.. పొట్టకూటి కోసం పడరాని పాట్లు పడుతున్నాయీ వలస బతుకులు.

వినోదం కోసం.. విరామం ఎక్కువ..



తెలుగు సినిమా ఇండస్ట్రీలో గత కొంతకాలంగా ముఖ్యంగా రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' చిత్రం తరువాత వచ్చిన పెద్ద సినిమాలన్నీ చాలా కాలం పాటు షూటింగులు జరుపుకుంటున్నాయి. కోవిడ్ 19 కారణంగా మొదలైన లాక్‌డౌన్ ప్రభావం షూటింగులపై పడిందన్నది కాదనలేని నిజం. డేట్లు సర్దుబాటు కాక, అనివార్య కారణాలు, ఆర్థిక సమస్యలు, అనుకోని విపత్తులు వల్ల సినిమా చిత్రీకరణలు జాప్యం కావడం సాధారణంగా జరిగే విషయం. అయితే ఇప్పుడు మాత్రం గ్రాండ్ సినిమాగా తెరకెక్కించాలన్న ఒత్తిడి.. హీరో ఇమేజ్ దృష్ట్యా కథను మార్చిమార్చి రాసుకోవడం షూటింగుల ఆలస్యానికి ప్రధాన కారణంగా ముందుకొచ్చింది. ఈ మధ్యకాలంలో చాలా గ్యాప్ తరువాత వచ్చిన వరుస సినిమాలన్నీ పరాజయం కావడంతో దర్శకులపై, హీరోలపై ఆ ప్రభావం పడింది.





ప్రారంభం ఇలా..

కోవిడ్‌కు ముందు ఇండస్ట్రీ నుంచి చిన్నా, పెద్ద సినిమాలు కలిపి 2019లో 238, కోవిడ్ సమయానికి ముందు 2020లో 63, కోవిడ్ తగ్గుముఖం పట్టాక 2021లో 204 సినిమాలు విడుదలయ్యాయి.

రెమ్యునరేషన్లు, కాస్ట్యూమ్స్, ప్రయాణ ఖర్చులు, షూటింగ్ సామాగ్రితో పాటు ఇప్పుడు గ్రాఫిక్ విజువల్స్, విఎఫ్ఎక్స్ సెట్టింగులు వంటివన్నీ సినిమాలో భాగం అవుతున్నాయి. 'విజువల్స్ ద్వారా ప్రతిదీ కమ్యూనికేట్ చేయడానికి ప్రయత్నిస్తాను' అనే రాజమౌళి 'ఈగ' సినిమా గ్రాండ్‌గా రావడం కోసం విజువల్ ఎఫెక్ట్స్ కోసం రెండేళ్ల సమయం తీసుకున్నారు. ఆ తరువాత 'బాహుబలి' చిత్రాన్ని రెండు భాగాలుగా 733 రోజుల్లో తెరకెక్కించారు. 2013లో మొదలైన 'బాహుబలి' ద బిగినింగ్ సినిమా 2015లో విడుదలైంది. అందులో జలపాత సన్నివేశానికి విఎఫ్ఎక్స్ జోడించడం కోసం 109 రోజుల సమయం పట్టింది. ఎక్కువ రోజులు షూటింగు జరుపుకున్న తెలుగు సినిమాగా 'బాహుబలి' రికార్డు సృష్టించిందని కూడా ప్రకటించారు. ఇక రెండవ భాగం విడుదలవ్వడానికి మరో రెండేళ్లు పట్టింది. మొన్నీమధ్య విడుదలైన 'ఆర్ఆర్ఆర్' షూటింగు పూర్తవ్వడానికి 300 రోజులు పట్టింది. 2018లో ప్రకటించిన ఈ ప్రాజెక్టు 2022కి గాని రాలేదు. ఇప్పుడు రాజమౌళి మహేష్‌బాబుతో ప్రకటించిన సినిమా 2023గాని పట్టాలెక్కదు. పూర్తయ్యేదెప్పటికో...

సినిమా ఫలితాలు ఎలా ఉన్నా ఈ ఒరవడి ఇండస్ట్రీ ఇతర పెద్ద సినిమా దర్శకులపై పెద్ద ఒత్తిడే తెచ్చిపెట్టింది. అందుకే పెద్ద హీరోలతో ప్రకటించిన సినిమాలు పట్టాలెక్కిన తరువాత కూడా మార్పులుచేర్పులు అంటూ కాలయాపన చేస్తున్నారు. బడా నిర్మాతలు, నిర్మాణసంస్థలు కూడా 'బడ్జెట్ ఎంతైనా పరవాలేదు.. సినిమా బాక్సాఫీసు బద్దలు కొట్టాలి అన్నట్లుగా ఒత్తిడి తెస్తున్నారు. అందుకే 2017 ఏప్రిల్‌లో మొదలుపెట్టి 2018 మార్చి నాటికి విడుదల చేసిన 'రంగస్థలం' సినిమా దర్శకుడు సుకుమార్ 2020లో ప్రకటించిన 'పుష్ప' సినిమాకు చాలా సమయం తీసుకున్నారు. రెండు భాగాలుగా తెరకెక్కుతుందని ప్రకటించిన ఈ సినిమా మొదటి భాగం 2021 ఆగస్టులో విడుదల వాయిదా పడి ఆ ఏడాది డిసెంబరు నాటికి గాని థియేటర్లలో రాలేదు. పార్ట్ 2 ఈ ఏడాది డిసెంబరుకు విడుదల చేస్తామని ప్రకటించారు. ఇప్పటికి నాలుగు వారాల సమయమే ఉన్నా ఇంతవరకు తాజా సమాచారం ప్రకటించలేదు.

చిరంజీవి, రామ్‌చరణ్ ప్రధాన తారాగణంగా కొరటాల శివ తెరకెక్కించిన 'ఆచార్య' చిత్రాన్ని 2019లో ప్రకటించి 2022లో విడుదల చేశారు. లాక్‌డౌన్ వల్ల షూటింగు వాయిదా పడడం ఒక ఎత్తయితే సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయాలన్న పెద్దల ఒత్తిడి కొరటాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నది సినిమా ఫలితాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఇక చాలా తక్కువ సమయంలోనే సినిమాలు పూర్తిచేస్తారన్న పూరీ జగన్నాథ్ 'లైగర్' సినిమాకు చాలా ఎక్కువ సమయమే తీసుకున్నారు.

తాజా ప్రకటనలు లేవు..

రామ్‌చరణ్, శంకర్ కాంబినేషన్‌లో ప్రకటించిన ఇంకా పేరు పెట్టని 'ఆర్‌సి 15' 2021లో ప్రకటించి 2023 ద్వితీయార్థానికి విడుదల చేస్తామని ప్రకటించారు. అలాగే జూనియర్ ఎన్‌టిఆర్, కొరటాల ప్రాజెక్టు ఈ ఏడాది మేలో ప్రకటించి వచ్చే ఏడాది 2023 మార్చి నాటికి విడుదల చేస్తామంటున్నారు. ప్రభాస్‌తో నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న సినిమా ప్రకటించి ఇప్పటికి రెండేళ్లు పూర్తవుతోంది. మరో రెండేళ్లకు అంటే 2024 విడుదల తేదీ ఇచ్చారు. జెర్సీ సినిమా తెరకెక్కించిన గౌతమ్ తిన్ననూరి రామ్‌చరణ్‌తో ప్రకటించిన 'ఆర్‌సి–16' ప్రాజెక్టు ఇంకా పట్టాలెక్కక ముందే ఆగిపోవడానికి కారణం బయటికి చెప్పకపోయినా 'ఆర్ఆర్ఆర్' ముందు విన్న కథలో మార్పులు చేయాలని పట్టుబడడమేనని అనధికార సమాచారం. ఆచీతూచీ అడుగులు వేయడం సరైనదే.. అయితే విరామం ఎంత తీసుకున్నా వినోదం లేకపోతే ఫలితం యథాతథమే..





చితక్కొట్టి సెమీస్‌కు..



జింబాబ్వేపై భారత్ ఘన విజయం

- సూర్యకుమార్, రాహుల్ అర్ధ సెంచరీలు
- గ్రూప్–2లో అగ్రస్థానం సైతం సొంతం

మెల్‌బోర్న్ : సూర్యకుమార్ యాదవ్ (61 నాటౌట్, 25 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు), కెఎల్ రాహుల్ (51, 35 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో చెలరేగగా..రవిచంద్రన్ అశ్విన్ (3/22), మహ్మద్ షమి (2/14) వికెట్ల వేటలో విజృంభించారు. కిక్కిరిసిన మెల్‌బోర్న్ మైదానంలో అటు బ్యాట్‌తో, ఇటు బంతితో తిరుగులేని ప్రదర్శన చేసిన టీమ్ ఇండియా 71 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. సూపర్12 గ్రూప్–2 చివరి మ్యాచ్‌లో ఏకపక్ష విజయం నమోదు చేసిన భారత్ గ్రూప్‌లో అగ్రస్థానంలో సెమీఫైనల్లోకి చేరుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 186 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఛేదనలో జింబాబ్వే 17.2 ఓవర్లలోనే చేతులెత్తేసింది. 115 పరుగులకే కుప్పకూలింది. 'సూర్యకుమార్ యాదవ్' మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.

సూర్య..సూపరో సూపర్ : టాస్ నెగ్గిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు ఆశించిన ఆరంభాన్ని ఇవ్వలేదు. తొలి తొమ్మిది బంతులకు భారత్ పరుగుల ఖాతా తెరువనేలేదు. రోహిత్ షాట్లకు చూసినా.. రాహుల్ ఆ ప్రయత్నమూ చేయలేదు. దీంతో పవర్‌ప్లేలో భారత్‌కు నిరాశే ఎదురైంది. రోహిత్ శర్మ (15) వికెట్ చేజార్చుకున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లి (26, 25 బంతుల్లో 2 ఫోర్లు), కెఎల్ రాహుల్ (51) రెండో వికెట్‌కు అర్థ సెంచరీ భాగస్వామ్యం నమోదు చేశారు. వేగంగా ఆడలేకపోయిన విరాట్ డగౌట్‌కు చేరుకోగా.. అక్కడి నుంచి సూర్యకుమార్ షో మొదలైంది. ఓ ఎండ్‌లో రాహుల్ ఫర్వాలేదనిపించగా, సూర్య విధ్వంసం సృష్టించాడు. 23 బంతుల్లోనే అర్థ సెంచరీ నమోదు చేశాడు. పెద్ద బౌండరీల మెల్‌బోర్న్‌లో పేసర్లు ఆఫ్‌లైడ్ వైడ్ బంతులేసినా.. లెగ్ సైడ్ సిక్సర్లు సంధించిన సూర్య కుమార్ అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 25 బంతుల్లోనే అజేయంగా 61 పరుగులు సాధించాడు. 34 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన రాహుల్ వెంటనే డగౌట్‌కు చేరుకోగా.. హార్దిక్ పాండ్య (18, 18 బంతుల్లో 2 ఫోర్లు) ఆశించిన వేగంగా ఆడలేదు. ఇతర బ్యాటర్లు తేలిపోయిన చోట.. సూర్య మరోసారి స్పెషల్ ఇన్నింగ్స్ ఆడాడు. భారత్‌కు 186 పరుగుల భారీ స్కోరు అందించాడు.

బౌలర్లు భళా : పొట్టి ప్రపంచకప్‌లో భారత బౌలర్లు తొలిసారి ప్రత్యర్థిని ఆలౌట్ చేశారు. 17.2 ఓవర్లలోనే జింబాబ్వే ఖేల్ ఖతం చేశారు. ముగ్గురు పేసర్లు భువనేశ్వర్ , అర్షదీప్ సింగ్, మహ్మద్ షమి నిప్పులు చెరిగే బంతులు సంధించటంతో జింబాబ్వే టాప్ ఆర్డర్ బెంబేలెత్తింది. వెస్లీ (0), క్రెయిగ్ (13), రేగిస్ (0), సీన్ విలియమ్స్ (11), టోనీ (5)లు ఆరంభంలోనే వికెట్ కోల్పోయారు. 36 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన జింబాబ్వేను.. సికందర్ రజా (34, 24 బంతుల్లో 3 ఫోర్లు), రియాన్ బర్ల్ (35, 22 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) ఆదుకునే ప్రయత్నం చేశారు. మిడిల్ ఆర్డర్‌లో విలువైన భాగస్వామ్యం నమోదు చేశారు. కానీ భారత బౌలర్ల దాడికి దాసోహం అవ్వక తప్పలేదు. అశ్విన్ మూడు వికెట్లు కూల్చగా, షమి రెండు వికెట్లు పడగొట్టాడు. 115 పరుగులకే పది వికెట్లు కోల్పోయిన జింబాబ్వే 71 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

ఇంగ్లాండ్‌తో సెమీస్‌కు సై

2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్ సూపర్12 సమరం ముగిసింది. ఆదివారం గ్రూప్–2లో మూడు మ్యాచులతో ఈ అంకానికి తెరపడింది. బుధవారం (నవంబర్ 9) నుంచి సెమీఫైనల్ సమరం షురూ కానుంది. గ్రూప్–1 నుంచి న్యూజిలాండ్, ఇంగ్లాండ్ సెమీస్‌కు చేరుకోగా.. గ్రూప్–2 నుంచి భారత్, పాకిస్థాన్‌లు అర్హత సాధించాయి. తొలి సెమీఫైనల్లో న్యూజిలాండ్, పాకిస్థాన్ (సిడ్నీ) తలపడనున్నాయి. రెండో సెమీఫైనల్లో (నవంబర్ 10) భారత్, ఇంగ్లాండ్‌లు అడిలైడ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. టైటిల్ పోరు నవంబర్ 13న మెల్‌బోర్న్‌లో జరుగనుంది. సెమీఫైనల్స్ సహా ఫైనల్స్‌కు రిజర్వ్ డే సదుపాయం ఉంది. వర్షం కారణంగా మ్యాచ్‌కు ఆటంకం కలిగితే.. తర్వాతి రోజున మ్యాచ్‌ను కొనసాగిస్తారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma, on behalf of Prajasakti Printers & Publishers Private Limited,BackSide Radio Station, Ulchala Road, Kurnool-518003,A.P State, Ph : 08518-259971,
and printed at Prajasakti Printers & Publishers Private Limited, Back side Radio station, Ulchala Road, Kurnool-518003, Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, e-mail:editorprajasakthi@gmail.com, RNI Regd.No.APTEL/2004/12202